


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి :04 సంచిక : 340 ఆంధ్ర ప్రదేశ్ సంపాదకులు బి .అనిల్ కుమార్ గురువారం శుక్రవారం జులై 04 2025

# హైదరాబాద్‌కు ప్రపంచ నగరాలతోనే పోటీ:

- -మహేశ్వరంలో ఇండస్ట్రియల్ పార్కును ప్రారంభించిన సీఎం రేవంత్
- -వందేళ్ల లక్ష్యంతో 'విజన్-2047' ప్రణాళికను రచిస్తున్నామన్న ప్రభుత్వం
- -పెట్టుబడిదారులకు పూర్తి రక్షణ కల్పిస్తామని హామీ
- -తయారీ రంగంలో 9 శాతానికి పైగా వృద్ధి సాధించామన్న మంత్రి శ్రీధర్ బాబు
- -15 రోజుల్లోనే పరిశ్రమల అనుమతులు మంజూరు చేస్తున్నామని వెల్లడి

తెలంగాణ రాజధాని హైదరాబాద్ దేశంలోని ఇతర నగరాలతో పోటీ పడటం లేదని, ప్రపంచంలోని అగ్రశ్రేణి నగరాలతో పోటీ పడుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, రాబోయే వందేళ్లను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి ప్రణాళికలు రచిస్తున్నామని స్పష్టం చేశారు. గురువారం నాడు రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి ముఖ్యమంత్రి పర్యటించారు. అక్కడ కొత్తగా ఏర్పాటు చేసిన ఇండస్ట్రియల్ పార్కుతో పాటు, 'మలబార్

2



జెమ్స్ అండ్ జ్యువెలరీ' తయారీ విభాగాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికే ఒక 'ఫ్యూచర్ సిటీ'ని అందిస్తోందని పేర్కొన్నారు.

# అరెస్ట్ ఎప్పుడు చేస్తారు? ఎదురుచూస్తున్నా...

## - ప్రభుత్వానికి పేర్ని నాని సవాల్

- -తన అరెస్ట్‌పై వస్తున్న వార్తలను ఖండించిన మాజీ మంత్రి పేర్ని నాని
- -ఎఫ్ఐఆర్ లేకుండా అరెస్ట్ ఎలా చేస్తారో చూస్తానంటూ వ్యాఖ్య
- -దమ్ముంటే అరెస్ట్ చేయాలని ప్రభుత్వానికి బహిరంగ సవాల్
- -ఇదంతా ప్రభుత్వ డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగమేనని ఆరోపణ

2



# కరేడు భూముల జోలికొస్తే చూస్తూ ఊరుకోం

## -: వైఎస్ షర్మిల

- -నెల్లూరు జిల్లా కరేడు రైతుల ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు
- -ఇండోసోల్ సోలార్ ప్లాంట్ కోసం భూసేకరణపై పీసీసీ చీఫ్ షర్మిల ఆగ్రహం
- -గ్రామ సభలు లేకుండా నోటిఫికేషన్ ఇవ్వడం నియంతృత్వ పోకడ అని విమర్శ
- -మూడు పంటలు పండే భూములను లాక్కోవద్దని ప్రభుత్వానికి డిమాండ్
- -భూసేకరణ నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలని షర్మిల హెచ్చరిక

నెల్లూరు జిల్లా కరేడులో ఇండోసోల్ కంపెనీ సోలార్ ప్లాంట్ ఏర్పాటు కోసం ప్రభుత్వం చేపట్టిన భూసేకరణపై ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పచ్చని పొలాలను నాశనం చేసి పరిశ్రమలు పెట్టాలనుకోవడం దారుణమని, కరేడు రైతుల భూముల జోలికి వస్తే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు. గత వైసీపీ ప్రభుత్వం ఈ కంపెనీకి అనుమతులు ఇస్తే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఏకంగా ఊరినే ఖాళీ చేయించేలా భూములు కేటాయించాలని చూడటం అన్యాయమని

2



# దేశ అత్యున్నత పురస్కారంతో ప్రధానికి ఘన సత్కారం

- ఘనా పార్లమెంట్‌లో ప్రధాని మోదీ ప్రసంగం
- ఆఫ్రికా అభివృద్ధికి భారత్ తోడ్పాటునందిస్తుందని హామీ
- ముప్పై ఏళ్ల తర్వాత ఘనా వెళ్లిన భారత ప్రధానిగా గుర్తింపు



2

# టీడీపీకి నిజమైన బ్రాండ్ కార్యకర్తలే

ప్రభుత్వ పరంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం ఎంత ముఖ్యమో, వాటిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడం కూడా అంతే కీలకమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పాలనతో పాటు పార్టీ కార్యక్రమాలకు తాను సమాన ప్రాధాన్యత ఇస్తున్నానని, ఇదే స్ఫూర్తితో కార్యకర్తలు కూడా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. కుప్పం నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. "సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటి ప్రచారం" అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని, దీని ద్వారా ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని చంద్రబాబు తెలిపారు. "అభివృద్ధికి బ్రాండ్ టీడీపీ అయితే, ఆ టీడీపీకి బ్రాండ్ కార్యకర్తలే. నేతలు అటూ ఇటూ మారుతున్నారేమో కానీ, కార్యకర్తలే శాశ్వతంగా ఉంటారు" అని అన్నారు.

- కుప్పం నియోజకవర్గ కార్యకర్తలతో సీఎం చంద్రబాబు కీలక సమావేశం
- సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటి ప్రచారంపై కేడర్‌కు దిశానిర్దేశం
- పనులు చేయడమే కాదు, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లడం కూడా ముఖ్యం అని స్పష్టీకరణ
- ప్రజల్లో చెడ్డపేరు తెచ్చుకునే నాయకులను ఉపేక్షించేది లేదని తీవ్ర హెచ్చరిక
- కుప్పంలో అన్నీ ఏసీ ఎలక్ట్రిక్ బస్సులు తిప్పుతామని హామీ

2





# కేటీఆర్, హరీశ్ రావులను తాము లెక్కలోకి తీసుకోబోం

## - కేటీఆర్, హరీశ్ రావు కాదు.. కేసీఆర్ మాట్లాడితే నేను మాట్లాడతా: కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని, ఆయన వస్తే ప్రతిపక్షాలు కోరుతున్న అన్ని అంశాలపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. ఉన్నతాధికారులతో రోడ్ల అభివృద్ధిపై సమీక్ష నిర్వహించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావులను తాము అసలు లెక్కలోకే తీసుకోవడం లేదని కోమటిరెడ్డి అన్నారు. "నేను హరీశ్ రావు, కేటీఆర్ మీద మాట్లాడను. కేసీఆర్ మాట్లాడితే మాట్లాడతాను. వీరు ఫ్లోర్ లీడర్లు ఏమీ కాదు. మాజీ మంత్రులు, ప్రస్తుతం ఎమ్మెల్యేలు" అంటూ ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమంలో తాము కీలక పాత్ర పోషించామని, రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వ తప్పుఒప్పులపై చర్చించాలంటే ప్రతిపక్ష నేత హోదాలో కేసీఆర్ సభకు రావాలని డిమాండ్ చేశారు.

# అంగన్వాడీ హెల్పర్లకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్

2

- -టీచర్లుగా పదోన్నతికి వయోపరిమితి పెంపు
- -45 ఏళ్ల నుంచి 50 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం
- -రాష్ట్రవ్యాప్తంగా 4,322 మందికి ప్రయోజనం
- -కీలక ఫైలుపై మంత్రి సీతక్క ఆమోద ముద్ర

# 'మనబడికి మహా న్యూస్'... ఛానల్‌ను మెచ్చుకున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్

2

- -'మనబడికి మహా న్యూస్' కార్యక్రమాన్ని ప్రశంసించిన మంత్రి నారా లోకేశ్
- -ప్రభుత్వ పాఠశాలల్లోని సంస్కరణలను చూపించడంపై హర్షం వ్యక్తం
- -సోషల్ మీడియా వేదికగా మహా న్యూస్ ఛానల్‌కు అభినందనలు
- -ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తీసుకొస్తామని వెల్లడి
- -ఛానల్ యాజమాన్యానికి, సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు



# "నేను తప్పు చేయలేదు".. సిట్ కస్టడీకి వెళ్తూ జైలు వద్ద చెవిరెడ్డి కేకలు

2

- -లిక్కర్ కేసులో మూడో రోజు సిట్ కస్టడీకి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి
- -జైలు నుంచి తరలిస్తుండగా "నేను తప్పు చేయలేదు" అంటూ కేకలు
- -తనపై అక్రమంగా కేసులు బనాయించారని ఆరోపణ
- -ఆయనతో పాటు వెంకటేష్ నాయుడిని కూడా ప్రశ్నిస్తున్న సిట్



# టీడీపీకి నిజమైన బ్రాండ్ కార్యకర్తలే

గత ప్రభుత్వంలో పెన్షన్లలో కోతలు విధించారని, కానీ తాము అర్హులందరికీ పెన్షన్లు అందిస్తున్నామని, ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని సూచించారు.కుప్పం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్టు చంద్రబాబు వెల్లడించారు. భవిష్యత్తులో కుప్పంకు ఎయిర్‌పోర్ట్ రానుందని, నియోజకవర్గంలో కేవలం ఏసీ ఎలక్ట్రిక్ బస్సులే నడిచేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. 100 శాతం సోలార్ రూఫ్ టాప్‌లు ఏర్పాటు చేయాలని, మల్లప్పకొండ వంటి ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. హంద్రీ-నీవా జలాలతో కుప్పంలో కరవు అనే మాటే లేకుండా చేస్తామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా పార్టీ నేతలకు చంద్రబాబు గట్టి హెచ్చరిక జారీ చేశారు. ప్రజలకు మేలు చేసే వారే తనకు దగ్గరగా ఉంటారని, ఎవరైనా ప్రజా వ్యతిరేకత మూటగట్టుకుంటే వారిని నిర్మొహమాటంగా పక్కన పెడతానని స్పష్టం చేశారు. ఈ ఫార్ములా కేవలం కుప్పానికే కాదని, రాష్ట్రవ్యాప్తంగా వర్తిస్తుందని తేల్చిచెప్పారు. రాబోయే నెల రోజుల్లో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రచారం పూర్తి చేయాలని, పార్టీ పట్ల సానుకూల దృక్పథాన్ని పెంచాలని కార్యకర్తలకు ఆయన లక్ష్యం నిర్దేశించారు.



## వైద్య ఆరోగ్యశాఖలో ఉద్యోగం చేయడం ఎంతో పుణ్యం

### డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ రఘురాం రెడ్డి

తుగ్గలి ,జులై 03 (

వైద్య ఆరోగ్యశాఖలో ఉద్యోగం చేయడం ఎంతో పుణ్యం అని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ రఘురాం రెడ్డి అన్నారు. గురువారం పగిడిరాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన పబ్లిక్ హెల్త్ నర్సు లక్ష్మీదేవి పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పదవీ విరమణ చేసిన లక్ష్మీదేవి హెల్త్ అసిస్టెంట్ గా, సూపర్వైజర్ గా, పబ్లిక్ హెల్త్ నర్స్ గా ఈ ప్రాంతంలో పనిచేసి ఎంతో మంది పేదలకు వైద్యం అందించి ఈ ప్రాంత ప్రజల మన్నలను పొందారని తెలిపారు. పదవీ విరమణ చేసిన లక్ష్మీదేవి మాట్లాడుతూ తన పదవీకాలం ఎక్కువ గా పగిడిరాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేశానని, ఈ ప్రాంత ప్రజలు తనను ఎంతో ఆదరించారని, వారు ఆదరణను ఎప్పటికీ మరువనన్నారు. అలాగే తనతో పనిచేసిన వైద్య సిబ్బంది, వైద్యులు కూడా తనకు ఉద్యోగరీత్యా సహకారం అందించారని వారి సహకారం కూడా మరువనని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి లు డాక్టర్ ఎం. ఎం. పాషా, డాక్టర్ సుజాత, ఏపీ ఎన్జీవో సంఘం నేత సాయిబాబా, రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగుల సంఘం నేత టిఎండి హుస్సేనీ, ఎం పి హెచ్ ఈవో బండయ్య, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ పరమేష్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్స్ .

**-ఐవీఆర్ఎస్ కాల్స్ అవేర్నెస్ కల్పించడం.**

**-పత్తికొండ డిప్యూటీ ఎంపీడీవో ఎం. నరసింహులు.**



పత్తికొండ, జూలై 03,(
పత్తికొండ మేజర్ గ్రామపంచాయతీ లో ఐ వి ఆర్ ఎస్ కాల్స్ కు సంబంధించి శానిటేషన్ మరియు కాలువలు శుభ్రపరచటం మరియు డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్ చేయటం కలెక్షన్ చేసిన చెత్త సంపద కేంద్రానికి తరలించడం తడి చెత్త పొడి చెత్త వేరు చేసి మరియు వర్మి కంపోస్ట్ తయారు చేయడం జరుగుతుంది మరియు స్పెషల్ డ్రైవ్ కింద ప్రజలకు అవేర్నెస్ కల్పిస్తూ డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్ చేస్తూ వారికి ప్రతిరోజు ట్రాక్టర్లు ఆటోలు మరియు ట్రై సైకిల్స్ ప్రతి ఇంటి దగ్గరికి పంపుతూ చెత్త సేకరించడం జరుగుతుందని పత్తికొండ డిప్యూటీ ఎంపీడీవో ఎం నరసింహులు వీధులు అన్ని పరిశీలించి పరిశుభ్రత చేయించడం ప్రజలతో మాట్లాడడం జరుగుతుంది.ఇందులో భాగంగా సానిటరీ ఇన్స్పెక్టర్ మద్రి స్వామి గ్రామపంచాయతీ వాటర్ మెన్ రామకృష్ణ , నరసన్న,పాల్గొనడం జరిగింది.

# హైదరాబాద్‌కు ప్రపంచ నగరాలతోనే పోటీ:

"రానున్న వందేళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని 'విజన్-2047' ప్రణాళికను రూపొందించాం. నగర అభివృద్ధి కోసం దేశ, విదేశీ కన్సల్టెంట్లు పని చేస్తున్నారు. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడిదారులకు పూర్తి రక్షణ కల్పించి, వారి వ్యాపారాలు లాభదాయకంగా సాగేలా చూసే బాధ్యత మాది" అని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. అభివృద్ధిలో తెలంగాణ.. తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలతో పోటీ పడుతోందని తెలిపారు.అంతకుముందు మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో తయారీ రంగం 9 శాతానికి పైగా వృద్ధి సాధిస్తోందని వివరించారు. ప్రభుత్వం ఇటీవల గ్రీన్ ఇండస్ట్రియల్, నూతన ఎంఎస్ఎంఈ పాలసీ-2025ను ఆమోదించిందని గుర్తుచేశారు. కొత్త పరిశ్రమల ఏర్పాటు కోసం 4,200 దరఖాస్తులు రాగా, వాటిలో 98 శాతం దరఖాస్తులను కేవలం 15 రోజుల్లోనే పరిష్కరించామని చెప్పారు. సింగిల్ విండో విధానం ద్వారా పారదర్శకంగా, వేగంగా అనుమతులు మంజూరు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

## దేశ అత్యున్నత పురస్కారంతో ప్రధానికి ఘన సత్కారం

"భారతదేశంలో సుమారు 2,500 రాజకీయ పార్టీలు ఉన్నాయి" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన ప్రకటన విన్న ఘనా పార్లమెంట్ సభ్యులు ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు. వారి స్పందనను గమనించిన ప్రధాని మోదీ చిరునవ్వులు చిందించారు. ఆఫ్రికా దేశమైన ఘనాలో పర్యటిస్తున్న ఆయన, గురువారం ఆ దేశ పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా భారత ప్రజాస్వామ్య వైవిధ్యం, దాని స్ఫూర్తి గురించి ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు.దేశంలోని వివిధ రాష్ట్రాలను భిన్నమైన పార్టీలు పాలిస్తున్నాయని, 22 అధికారిక భాషలతో పాటు వేల సంఖ్యలో ఇతర భాషలు ఉన్నాయని మోదీ తెలిపారు. ఈ భిన్నత్వమే భారతీయుల విశాల హృదయానికి కారణమని, అందుకే ప్రపంచంలో ఎక్కడికెళ్లినా భారతీయులు అందరితో సులభంగా కలిసిపోతారని వివరించారు.ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీకి అరుదైన గౌరవం దక్కింది. ఘనా దేశ అత్యున్నత పురస్కారమైన 'ది ఆఫీసర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా' అవార్డుతో ఆ దేశ ప్రభుత్వం ఆయనను సత్కరించింది. రాజధాని అక్రాలో జరిగిన కార్యక్రమంలో ఘనా అధ్యక్షుడు జాన్ డ్రమానీ చేతుల మీదుగా మోదీ ఈ పురస్కారాన్ని స్వీకరించారు. ఈ అవార్డును 140 కోట్ల మంది భారతీయులకు అంకితమిస్తున్నట్లు ప్రధానమంత్రి ప్రకటించారు.2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని మోదీ పునరుద్ఘాటించారు. ఆఫ్రికా అభివృద్ధి ప్రయాణంలో భారత్ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. జీ20 కూటమిలో ఆఫ్రికా యూనియన్‌కు శాశ్వత సభ్యత్వం లభించడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. గత మూడు దశాబ్దాల తర్వాత ఒక భారత ప్రధాని ఘనాలో పర్యటించడం ఇదే మొదటిసారి.

## సివిల్ సప్లై హమాలీలకు డ్రైవర్ మామూలు పెంచాలి - సిఐటియు

పత్తికొండ ,జూలై 03 (



పత్తికొండ పట్టణంలోని స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణలో ఉన్న సివిల్ సప్లై గోడౌన్ ముందు గురువారం సిఐటియు అనుబంధ సంఘం సివిల్ సప్లై గోడౌన్ హమాలీల యూనియన్ నాయకులు శీను ఆధ్వర్యంలో సివిల్ సప్లై అన్లోడ్ లారీలను నిలుపుదల చేసి సివిల్ సప్లై గోడౌన్ హమాలీలకు డ్రైవర్ మామూలు పెంచాలని ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పత్తికొండ మండల సిఐటియు కార్యదర్శి డి. గోపాల్, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దస్తగిరి, సిఐటియు నాయకులు ఎం. రవిచంద్ర, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీలకు జిల్లాలో డ్రైవర్ మాములు 60 రూపాయలు ఇస్తున్నారని పత్తికొండ సివిల్ సప్లై గోడౌన్ హమాలీలకు ఆరు సంవత్సరాల నుండి డ్రైవర్ మామూలు పెంచకపోవడం బాధాకరమైన విషయం అన్నారు. సంబంధిత కాంట్రాక్టర్ కనీసం ఆ ఊసైన ఎత్తకపోవడం ఎంతవరకు సమంజసం అని సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా హమాలీల ఆధ్వర్యంలో ధర్నా నిరసనలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై గోడౌన్ హమాలీలు ఆచారి, సురేంద్ర, లచ్చి, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## హంద్రీనీవా కాలువ సిమెంట్ లైనింగ్ పనులు పరిశీలన ...సిపిఎం

పత్తికొండ , జూలై 03 (



హంద్రీనీవా కాలువ సిమెంట్ లైనింగ్ పనులు నాసిరకంగా జరుగుతున్నాయని సమాచారంతో సిపిఎం పార్టీ బృందం పరిశీలన చేయగా ఏ మాత్రం నాణ్యతలేనటువంటి పనులను చేస్తుండగా సీపీఎం పార్టీ నాయకత్వం అడ్డుకుంది అధికారులు అక్కడి నుంచి పరార్ కావడంతో వెంటనే అధికారపై చర్యలు తీసుకోవాలని నాసిరకం పనులను ఆపాలని రాస్తారోకో చేశారు అనంతరం పోలీసులు జోక్యం చేసుకొని అధికారులతో మాట్లాడుతామని చెప్పడంతో ధర్నా కార్యక్రమం విరమించారు విరమించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి మండల కమిటీ సభ్యులుదస్తగిరి గంగన్న రవిచంద్ర ప్రజానాట్యమండలి కార్యదర్శి రమేస్ కాసిం రంగప్ప డివైఎఫ్ఐ అధ్యక్షులు దుగ్గెన్న రాజశేఖర్ పాల్గొన్నారు

# కరేడు భూముల జోలికొస్తే చూస్తూ ఊరుకోం: వైఎస్ షర్మిల

ఈ మేరకు కరేడు రైతులు చేస్తున్న పోరాటానికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. "కరేడు రైతులది బతుకు పోరాటం. ఊరిని చంపి పరిశ్రమ పెడతాం అంటే చూస్తూ ఊరుకునేది లేదు. కరేడు భూములు జోలికొస్తే రైతుల పక్షాన ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం. పచ్చటి పొలాల్లో ప్రజా అభిప్రాయం సేకరించకుండా భూ సేకరణకు నోటిఫికేషన్ ఇవ్వడం దుర్మార్గం. ఇది కూటమి ప్రభుత్వ నియంత పోకడకు నిదర్శనం. ప్రజల నిర్ణయానికి వ్యతిరేకంగా ఇండోసోల్ సోలార్ కంపెనీకి 8,458 ఎకరాలు దారాదత్తం చేస్తామనడం ద్రోహం. గత వైసీపీ ప్రభుత్వం షిరిడీ సాయి అనుబంధ కంపెనీకి అనుమతులు ఇస్తే, ఇప్పుడు కూటమి ప్రభుత్వం భూ సేకరణకు కనీసం గ్రామ సభలు పెట్టలేదు. మూడు పంటలు పండే పచ్చటి పొలాల్లో పరిశ్రమ వద్దంటున్న రైతుల గోడు వినలేదు. ఇండోసోల్ కంపెనీకి అదనంగా భూములు కేటాయించి, ఊరినే ఖాళీ చేయించాలని చూస్తున్నారు. శాంతియుత ఉద్యమం చేసే కరేడు గ్రామ ప్రజలను నిర్బంధించడాన్ని, అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం. కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. వెంటనే భూసేకరణకు ఇచ్చిన నోటిఫిషన్ ను రద్దు చేయండి. సోలార్ ప్లాంట్ ఏర్పాటుపై కరేడు గ్రామ ప్రజల అభిప్రాయాన్ని తీసుకోండి. గ్రామ సభలు నిర్వహించండి. రైతుల డిమాండ్లపై సానుకూలంగా స్పందించండి. పరిశ్రమల ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదు... అలా అని రైతుల శవాల మీద అక్రమంగా భూసేకరణ చేయాలని చూస్తే మాత్రం సహించేది లేదు" అంటూ ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## అంగన్వాడీ హెల్పర్లకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్

తెలంగాణలోని అంగన్వాడీ సహాయకులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక శుభవార్తను అందించింది. అంగన్వాడీ టీచర్లుగా పదోన్నతి పొందేందుకు ఉన్న గరిష్ఠ వయోపరిమితిని పెంచుతూ ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం ద్వారా వేలాది మంది సహాయకులకు ప్రయోజనం చేకూరనుంది.ఇంతవరకు అంగన్వాడీ సహాయకుల నుంచి టీచర్లుగా పదోన్నతి పొందాలంటే గరిష్ఠ వయసు 45 ఏళ్లుగా ఉండేది. తాజాగా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఈ నిబంధనను సవరించి, వయోపరిమితిని 50 ఏళ్లకు పెంచింది. ఈ మార్పునకు సంబంధించిన ఫైలుపై ఆ శాఖ మంత్రి సీతక్క గురువారం సంతకం చేసి ఆమోదం తెలిపారు.ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల రాష్ట్రవ్యాప్తంగా పని చేస్తున్న 4,322 మంది అంగన్వాడీ సహాయకులకు పదోన్నతి పొందేందుకు మార్గం సుగమమైంది. మంత్రి ఆమోదం లభించడంతో ఈ అంశంపై అధికారిక ఉత్తర్వులు త్వరలోనే వెలువడనున్నాయని సంబంధిత వర్గాలు తెలిపాయి

## 'మనబడికి మహా న్యూస్'... ఛానల్‌ను మెచ్చుకున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన సంస్కరణలు, వాటి ద్వారా వస్తున్న సానుకూల ఫలితాలపై 'మనబడికి మహా న్యూస్' పేరిట ప్రత్యేక కథనాలను ప్రసారం చేస్తున్న 'మహా న్యూస్' ఛానల్‌ను ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అభినందించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. "ప్రభుత్వ విద్యా వ్యవస్థలో మేము చేపట్టిన సంస్కరణలు, వాటి ఫలితాలు "మనబడికి మహా న్యూస్" పేరుతో ప్రసారం చేస్తున్న మహా న్యూస్‌కు అభినందనలు. దేశంలోనే సమున్నతంగా నిలిచేలా కూటమి ప్రభుత్వం ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తీసుకొచ్చేందుకు తీవ్రంగా కృషి చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల నుంచి ఒకేసారి మహా న్యూస్ చేస్తున్న ఈ ప్రసారాలు ప్రభుత్వ విద్యా వికాసానికి ఎంతో దోహదం చేస్తాయి. తొలిసారిగా ప్రభుత్వ విద్యాలయాల్లో జరిగిన మంచి గురించి నాన్ స్టాప్ కథనాలు చేస్తున్న మహా న్యూస్ యాజమాన్యానికి, జర్నలిస్టులకు, సిబ్బందికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు" అంటూ ట్వీట్ చేశారు.

# అరెస్ట్ ఎప్పుడు చేస్తారు? ఎదురుచూస్తున్నా...

తన అరెస్ట్ గురించి కొన్ని రోజులుగా జరుగుతున్న ప్రచారంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి పేర్ని నాని తీవ్రస్థాయిలో స్పందించారు. తనపై ఇప్పటివరకు ఎలాంటి ఎఫ్ఐఆర్ నమోదు కాలేదని, అలాంటప్పుడు అరెస్ట్ ఎలా చేస్తారని ప్రశ్నించారు. దమ్ముంటే తనను అరెస్ట్ చేయాలంటూ ప్రభుత్వానికి ఆయన బహిరంగంగా సవాల్ విసిరారు.గురువారం మచిలీపట్నంలో పార్టీ కార్యకర్తలతో సమావేశమైన అనంతరం పేర్ని నాని మీడియాతో మాట్లాడారు. "గత నెల రోజులుగా నన్ను అరెస్ట్ చేస్తారని కొన్ని మీడియా సంస్థలు ప్రచారం చేస్తున్నాయి. నేను పారిపోతాననే ఉద్దేశంతో ఇలాంటి వార్తలు సృష్టిస్తున్నారు. కానీ నేను ఎక్కడికీ వెళ్లను, ఇక్కడే ఉంటాను" అని ఆయన తేల్చిచెప్పారు. ఇది కేవలం పచ్చ మీడియా చేస్తున్న విష ప్రచారమని, వారి సునకానందం కోసమే ఇలాంటి రాతలు రాస్తున్నారని మండిపడ్డారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన నేపథ్యంలో, ప్రజల దృష్టిని మరల్చేందుకే (డైవర్షన్ పాలిటిక్స్) తన అరెస్ట్ అంశాన్ని తెరపైకి తెచ్చారని పేర్ని నాని ఆరోపించారు. స్థానిక మంత్రి కొల్లు రవీంద్రపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. "బందరు పోర్టు, ఫిషింగ్ హార్బర్ పనులు జరుగుతుంటే రాని ఆనందం, నన్ను అరెస్ట్ చేస్తే మంత్రి కొల్లు రవీంద్ర కళ్లలో కనిపిస్తుందట. ఇంతకంటే శాడిజం ఉంటుందా?" అని నాని ప్రశ్నించారు.ఒకవేళ ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టి ఎఫ్ఐఆర్ నమోదు చేసినా, తాను చట్టపరంగా, న్యాయపరంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని ధీమా వ్యక్తం చేశారు. న్యాయస్థానాల్లో పోరాడి, బెయిల్‌పై బయటకు వచ్చి మళ్లీ వైఎస్ జగన్ జెండాను మోస్తానని అన్నారు. నకిలీ ఇళ్ల పట్టాల కేసులో తనపై వస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని, బందరులో ఇచ్చిన ప్రతి పట్టా రికార్డులు ప్రభుత్వ వెబ్‌పోర్టల్‌తో పాటు అన్ని సంబంధిత కార్యాలయాల్లో ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు.

# "నేను తప్పు చేయలేదు"..

## సిట్ కస్టడీకి వెళ్తూ జైలు వద్ద చెవిరెడ్డి కేకలు

లిక్కర్ కేసులో అరెస్టయిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని మూడో రోజు విచారణ నిమిత్తం సిట్ అధికారులు తమ కస్టడీలోకి తీసుకున్నారు. అయితే, జైలు నుంచి ఆయన్ను విచారణకు తరలిస్తున్న సమయంలో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. "నేను ఏ తప్పు చేయలేదు, నాపై తప్పుడు కేసులు పెట్టారు" అంటూ చెవిరెడ్డి గట్టిగా కేకలు వేయడం అక్కడ కలకలం సృష్టించింది.వివరాల్లోకి వెళితే, లిక్కర్ కేసుకు సంబంధించి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో పాటు వెంకటేష్ నాయుడిని కూడా సిట్ అధికారులు గురువారం కస్టడీకి తీసుకుని ప్రశ్నించనున్నారు. ఈ క్రమంలో వారిని జైలు నుంచి బయటకు తీసుకువస్తుండగా, చెవిరెడ్డి ఒక్కసారిగా తాను నిర్దోషినంటూ నినాదాలు చేశారు. తనను ఈ కేసులో అన్యాయంగా ఇరికించారని ఆయన ఆరోపించారు.ఇదిలా ఉండగా, గడిచిన రెండు రోజుల విచారణలో చెవిరెడ్డి నుంచి సిట్ అధికారులకు ఆశించిన స్థాయిలో సహకారం అందలేదని తెలుస్తోంది. అధికారులు అడిగిన ప్రశ్నలకు ఆయన దాటవేత ధోరణి ప్రదర్శిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మూడో రోజు విచారణ కీలకంగా మారింది. కేసులో కీలక సమాచారం రాబట్టేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు

# కూటమిది అభివృద్ధి వైసీపీది విధ్వంసం

## - కూటమి అధికారంలోకి వచ్చాక మౌలిక సదుపాయాలతో కళకళలాడుతున్న గ్రామాలు

## - కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు







అక్షర విజేత రావులపాలెం
డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం మండలంలో విధ్వంసమే ఆలంబనగా పనిచేసిన వైసీపీ ప్రభుత్వానికి, అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనిస్తున్నారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. గురువారం రావులపాలెం మండలం లక్ష్మీ పోలవరం గ్రామంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మొదటగా గ్రామంలో ఉన్న రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్, అన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. తరువాత ఆయన ప్రజలతో మమేకమయ్యారు. గత ఐదేళ్లలో గ్రామాల్లో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా జరగలేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ఎన్నో పనులు చేపట్టామని ఆయన తెలిపారు. ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో అమలుపరిచిన హామీలు, సంక్షేమం, అభివృద్ధి గురించి వివరించారు. స్వయంగా ఎమ్మెల్యే ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన పలువురు ఎమ్మెల్యే బండారు వద్ద తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో రాష్ట్రంలో భయానకమైన వాతావరణం ఉండేదని కూటమి అధికారంలోకి వచ్చాక ప్రశాంతత నెలకొందని అన్నారు. విధ్వంసం పాలైన రాష్ట్రాన్ని గాడిన పెట్టి వికాసం దిశగా పయనింపచేస్తున్నామన్నారు. సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా ఇంటింటికి వెళ్లి పలకరిస్తున్నప్పుడు ప్రజల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందని ఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

# కొట్నాపల్లి క్వారీ పై చర్యలేవి!!

## -బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు





అక్షర విజేత,అల్లూరి జిల్లా, హుకుంపేట:
హుకుంపేట మండల కేంద్రానికి అనుకుని వున్నా కొట్నాపల్లి క్వారీ పై సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవటం లో ఎందుకు విఫలం అవుతున్నారని బీజేవైఎం అరకు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు ప్రశ్నించారు, గత కొన్ని నెలలు గా కొట్నా పల్లి క్వారీ వల్ల ఇబ్బందులు ఎదురుకుంటున్నా ప్రజలు ఆందోళన లు చేస్తూ, స్పందన లో సైతం పిర్యాదు చేస్తున్నారని అయినా అధికారుల్లో కనీసం చలనం లేకపోవటం ఆశ్చర్యకరం అన్నారు, అనుమతులకు మించి రిగ్గింగ్ బ్లాస్ట్ చెయ్యటంతో సమీపంలోనీ గిరిజన ప్రజల అవాసాలు దెబ్బతినటమే కాకా అనారోగ్యల బారిన పడుతున్నామని, క్వారీ డస్ట్ వలన పంటలు కూడ సక్రమంగా పండే పరిస్థితి లేదని స్థానిక ప్రజలు తమ దృష్టికి తీసుకు వచ్చారాని అయన తెలిపారు, స్పందన లో పిర్యాదు చేసిన కూడ ఫలితం లేకపోవటం తో గిరిజన ప్రజలు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు, మోతాదుకి మించి మందుగుండు రిగ్గింగి బ్లాస్టింగ్ చెయ్యటం మూలాన గర్భిణీ స్త్రీలు, ఈ లోకం చూడని పశు గుడ్డు కూడ వాయు కాలుష్యం, నీటి కాలుష్యం వల్ల అనారోగ్యం బారిన పడి గ్రహణం మొర్రి, ఊపిరి తిత్తుల సమస్య వంటి వ్యాధులతో జన్మించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు,త్వరలో బాధిత గిరిజన గ్రామాలను మా రాష్ట్ర, జిల్లా నాయకులతో సందర్శించి అధికారుల అలసత్వం పై జాతీయ ఎస్టి కమిషన్, మానవ హక్కుల కమిషన్ కు పిర్యాదు చేస్తామని స్పష్టం చేసారు, ఇకనైనా ప్రజల కోసమే పని చెయ్యటానికి వచ్చిన అధికారులు ప్రజల పక్షాన నిలిచి కొట్నా పల్లి క్వారీ పై తగు చర్యలు తీసుకుని గిరిజన ప్రజలకు క్వారీ సమస్య నుంచి విముక్తి చెయ్యాలని డిమాండ్ చేసారు

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు -తోట సీతారామలక్ష్మి...

అక్షరవిజేత,భీమవరం:
భీమవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో భీమవరం పట్టణ టిడిపి అధ్యక్షుడు మద్దులు రాము అధ్యక్షతన భీమవరం 8 వార్డు చినరంగనిపాలెం కంకరదొడ్డి వద్ద నుండి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నియోజకవర్గ ఇన్చార్జ్ పోలీట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మీ ప్రారంభించారు. ఈసందర్భంగా తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తిచేసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు సౌరద్యంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ సామాజిక పెన్షన్లను పెంచి వృద్ధులకు 4 వేల రూపాయలు వికలాంగులకు 6 వేలు కిడ్నీ వ్యాధిగ్రస్తులకు15 వేల రూపాయలు ప్రతినెల 1వ తేదీన వారి ఇంటి వద్దకు వెళ్లి అందిస్తున్నామన్నారు. టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ తల్లికి వందనం ద్వారా ఇంటి లో ఎంతమంది విద్యార్థులు ఉన్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయం అందిస్తున్నా మన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వ రరావు మాట్లాడుతూ దీపం పథకంలో మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ కూటమి ప్రభుత్వం అందిస్తుందని నిరుద్యోగులకు మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ఇచ్చిన హామీలను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నామన్నారు. టిడిపి డ్వాక్రా అంగన్వాడి ప్రధాన కార్యదర్శి మేరగాని నారాయ ణమ్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో సాధించిన విజయాలు అభివృద్ధి సంక్షేమం గురించి ప్రజలకు వివరించడానికి ఇంటింటికి వెళుతున్నా మన్నారు. టిడిపిపట్టణ టిడిపి అధ్యక్ష కార్యదర్శులు మద్దుల రాము చల్లబోయిన గోవింద్ మాట్లాడుతూ భీమవరం పట్టణంలోని 116 బూత్ లలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తూ క్లస్టర్ యూనిట్ బూత్ కన్వీనర్లు కోకన్వీనర్లు వార్డు కమిటీల నాయకులు ఒక్కొక్కరు ప్రతి ఇంటికి వెళ్లి రోజుకి 50 ఇళ్ల చొప్పున ప్రజల నుండి సమస్యలను సలహాలు సూచనలు సేకరిస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు మెరగాని నారాయణమ్మ మామిడిశెట్టి ప్రసాద్ ఇందుకూరి రామలింగరాజు మైలాబత్తుల ఐసాక్ బాబు మాదాసు కనకదుర్గ సయ్యద్ నసీమా బేగం ఎండి షబీనా గంధం రాధ సునీత అంబల్ల జోగేశ్వరి నక్క లక్ష్మి మెంటే గోపి పామర్తి వెంకటరామయ్య ఉప్పులూరి చంద్రశేఖర్ చల్లబోయిన సుబ్బారావు ఎండి నౌషాద్ గంట త్రిమూర్తులు బొక్క చంద్రమోహన్ గూడూరి రామకృష్ణ పాల శ్రీరామదాసు గూడూరి సుబ్బారావు గొలగాని రమేష్, భీమవరపు పెద్దిరాజు పితాని సోమరాజు గూడూరి రమేష్ ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు గాదిరాజు నారాయణరాజు చల్లబోయిన జయరాజ్ బొక్క సూరిబాబు పాల రామకృష్ణ వీరవల్లి ఉమామహేశ్వరరావు కోంఢ్రు శ్రీనివాస్ విజ్జురోతూ రాఘవలు గొంతేన శ్రీనివాస్ మాంతి గణపతి



మరపట్ల శ్యాంబాబు మిర్తిపాటి గున్నేశ్వరరావు తుంపూడి వెంకటకృష్ణగుప్తా దొంగ వెంకటేశ్వరరావు పడమట నరసింహమూర్తి వీరవల్లి భార్గవ్ వాసర్ల ప్రభాకర్ మద్దుల మూర్తి ములుగుర్తి శ్రీనివాస్ శివాని చల్లబోయిన కిరణ్ కుమార్ ఎండి షాభు ఎస్కే రబ్బాని ఎండి ఫిరోజ్ చింతపల్లి బాలాజీ వల్లవరపు సుబ్రహ్మణ్యం తుమ్మిడి సుబ్బారావు తిరుమలశెట్టి శ్రీను క్లస్టర్ యూనిట్ బూత్ కన్వీనర్లు కోకన్వీనర్లు వార్డు కమిటీ నాయకులు అనుబంధ సంస్థ కమిటీల నాయకులు పాల్గొన్నారు.



# జగన్‌ను కలిసిన గొట్టుముక్కల



అక్షర విజేత, ఆచంట:
వైయస్సార్సీపి యువజన విభాగం ఆచంట నియోజకవర్గ అధ్యక్షుడు గొట్టుముక్కల సునీల్ వర్మ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తాడేపల్లి లో నిర్వహించిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం కార్యవర్గ సమావేశంలో సునీల్ వర్మ పాల్గొన్నారు. సమావేశం అనంతరం పార్టీ ఆచంట నియోజకవర్గ ఇన్చార్జ్ , రాష్ట్ర పీఏసీ సభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజు ఆశీస్సులతో అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిశారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి యువ నాయకులందరినీ, కార్యకర్తలను కలుపుకొని ముందుకు సాగాలని అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశించినట్లు సునీల్ వర్మ విలేకరులకు తెలిపారు.

# అర్హులకు సంక్షేమ పథకాలు



అక్షరవిజేత, పాలకొల్లు:
అర్హులైన పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. సుపరి పాలన- తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన పాలకొల్లు మండలం తిల్లపూడిలో పర్యటించారు. మంత్రి రామానాయుడుకు గ్రామ ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. ప్రజలందరినీ మంత్రి ఆప్యాయంగా పలకరిస్తూ కుశల ప్రశ్నలు వేశారు. గత ప్రభుత్వ పరిపాలన ఎలా ఉంది? ప్రస్తుత టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వ పరిపాలన ఎలా ఉందని? ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ఆయన ప్రజలను అడగగా వారందరూ పథకాల అమలపై సంతృప్తిని వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధి , ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# బాబు షూరిటీ-మోసం గ్యారంటీ



అక్షర విజేత, ఆచంట:
వైసిపి రాష్ట్ర అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు భీమవరంలో శుక్రవారం 'బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ పోడూరు మండల కన్వీనర్ పిల్లి నాగన్న తెలిపారు. పార్టీ ఆచంట నియోజకవర్గ ఇన్చార్జి చెరుకువాడ శ్రీరంగనాథరాజు నాయకత్వంలో మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు అంతా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు

# రహదారిని బాగు చేయండి



అక్షర విజేత, పాలకొల్లు:
గోతులతో, బురదమయంగా ఉన్న మట్టపర్రు రహదారిని బాగు చేయాలంటూ ఆ గ్రామ ప్రజలు ధర్నా నిర్వహించారు. గ్రామస్తులు ఉదయం పెద్ద సంఖ్యలో పాలకొల్లు మార్టేరు రహదారి జంక్షన్ కు చేరుకుని దాదాపు మూడు గంటలపాటు ధర్నా కొనసాగడంతో మట్టపర్రు కి రాకపోకలు నిలిచిపోయాయి. అద్వానంగా ఉన్న రోడ్డుతో ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారనీ, రోడ్డుపై వెళ్లలేక నరకయాతన పడుతున్నామనీ, రహదారిని వెంటనే అభివృద్ధి చేయాలని వారు నినాదాలు చేశారు. దాదాపు రెండు కిలోమీటర్ల దూరం ఉండే ఈ మెటల్ రోడ్డు నిర్మించి 10 ఏళ్ళు అవుతుంది. రహదారి గత 7, 8 ఏళ్లుగా భారీ గోతులతో అధ్వానంగా ఉంది. 2 ఏళ్ల కిందట వైసీపీ ప్రభుత్వంలో తాత్కాలికంగా మరమ్మత్తులు చేశారు. గత ఏడాదిలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వచ్చాక రహదారి అభివృద్ధి చేస్తామని టిడిపి నేతలు హామీ ఇచ్చారు. టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తయినా ఇంకా ఈ రహదారి అభివృద్ధికి నోచుకోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి రహదారిని అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఘనంగా జన్మదిన వేడుకలు

అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు మండలం పడమర విప్పర్రు లో వేంచేసి ఉన్న సంతాన సుబ్రమణ్య స్వామి ఆలయ ప్రధాన అర్చకులు, బి.వి.ఆర్ కళా కేంద్రం గౌరవ సలహాదారు కొడవటిగంటి వెంకట నరసింహాచార్యులు జన్మదిన వేడుకలను బుద్దాల కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించారు. సభకు బివిఆర్ కళా కేంద్రం అధ్యక్షులు బుద్దాల వెంకట రామారావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, నవోదయ ఫ్రెండ్స్ యూనియన్ అధ్యక్షులు ఎగ్గిన నాగబాబు, లైన్స్ క్లబ్ మాజీ గవర్నర్ గట్టి మాణిక్యాలరావు మాట్లాడుతూ నర్సింహాచార్యులు మానవ సేవలో కూడా కొనసాగటం హర్ష నియమన్నారు. తన సంపాదనలో అధిక భాగాన్ని పేదల కోసం వినియోగించడం ప్రశంసనీయమన్నారు.%వా% పెంటపాడు మండల విద్యాశాఖ అధికారి టివి రామకృష్ణ, పిటి వెంకన్న , మేన నానాజీ, ఆకుతీగపాడు సర్పంచ్ వెంకటేశ్వరరావు , వేమూరి శ్రీనివాసరావు, వాసవి ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ ఎన్వి రమణ రావు. పసుపులేటి రామచంద్రావు , లైన్స్ క్లబ్ కార్యదర్శి కోటి కిషోర్ , లయన్స్ క్లబ్ కోశాధికారి ఎర్ర ఆంజనేయులు పాల్గొన్నారు.



# తరాలు గడిచిన చొప్పెల్ల హెడ్ లాకులు తీరని సమస్యలు





## విడుదల కాని నిర్వహణ ఖర్చులు -శిథిలమవుతున్న షట్టర్లు,గేట్లు

అక్షర విజేత ఆలమూరు

డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలో

సర్ ఆర్థర్ కాటన్ మహాశయుని కరుణా కటాక్షలతో గోదావరి డెల్టా ప్రాంతం సస్యశ్యామలమవుతున్న సంగతి అందరికీ తెలిసిందే. ఆ మహనీయుడు నిర్మించిన కట్టడాలలో ఇదొకటి. 1850లో ఈ లాకును నిర్మించారు.ఆ తర్వాత వందేళ్లకు అంటే 1949లో మరోసారి స్లాబ్ ఇతర అభివృద్ధి పనులు చేపట్టారు. ఆ తర్వాత నుంచి ఈ లాకు అభివృద్ధి అంతంత మాత్రమేనని చెప్పవచ్చు. ధవలేశ్వరం బ్యారేజ్ నుంచి విడుదలయ్య నీరు వేమగిరి వద్ద ఒకటి సామర్లకోట వైపుకు మరొకటి కోటపల్లి వైపుకు రెండుగా చీలి పోతాయి. ఈ కోటిపల్లి కెనాల్ కు చొప్పెల్ల హెడ్ లాకుగా నిర్మించారు.ఈ లాకు దిగువన ఆలమూరు, కపిలేశ్వరపురం, కూళ్ల,మసకపల్లి,ఎర్రపోతవరం(మంజీరా), కెఎమ్‌జి టైలాండ్ వద్ద సబ్ లాకులను నిర్మించారు.ఈ హెడ్ లాకు పరిస్థితే ఇలాగుంటే కింద లాకుల మరింత దయనీయంగా మారాయి.ఈ లాకుల అభివృద్ధి మాట ఎలా ఉన్నా కనీసం నిర్వహణా ఖర్చులు కూడా చాలా ఏళ్ల నుండి ప్రభుత్వం మంజూరు చేయడం లేదని అక్కడ పనిచేసే ఉద్యోగులు వాపోతున్నారు. చాలా లాకులు శిథిలవస్తులోనే ఉన్నాయి. కొత్తపేట నియోజకవర్గం పరిధిలో పర్యటక కేంద్రంగా ఉండే లొల్ల లాకులు కూడా శిథిలావస్థకు చేరుకున్నాయి. లక్షలాది ఎకరాల భూములను సస్యశ్యామలం చేసే ఈ నీటిపారుదల వ్యవస్థకు సంబంధించిన లాకులను పటిష్ఠ పరచాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఇటీవల పలుసార్లు అసెంబ్లీలో ప్రస్తావించారు. అందుకు సంబంధించిన అంచనాలు కూడా తయారు చేయించారు.అయితే ప్రభుత్వం నుంచి ఎందుకో చర్యలు ఉండటం లేదని విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఈ లాకులు వద్ద నీటి నిల్వలను పెంచి తగ్గించడానికి కీలకంగా ఉండే షెట్టర్లకు గ్రీజు పెట్టే పరిస్థితి కూడా కానరావడం లేదు. ఈ ప్రభుత్వమే కాదు గత రెండు దశాబ్దాలుగా ఈ లాకులకు తగినంత ప్రాదాన్యత కల్పించడం లేదనే చెప్పాలి.



**చొప్పెల్ల లాకును రక్షించిన చెట్టు**

శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ లాకులను చెట్టు రక్షించింది అంటే ఆశ్చర్యం కలగక మానదు. కానీ జరిగింది అదే. ఎలాగంటే 1986 వరదలకు గండి పడడంతో ఈ కాలువలోకి వరద నీరు పోటెత్తింది. పెద్ద ఎత్తున నీరు రావడంతో గేట్లు అన్నీ ఎత్తివేసినా ఈ లాకులు భరించే పరిస్థితి లేదు. అధిక నీటి ప్రవాహానికి ఈ లాకు పూర్తిగా ద్వంసం అవుతుందని రైతులు, ప్రజలు ఆందోళన చెందారు. కాని అదృష్టవశాత్తు అదే సమయంలో పురాతన చెట్టు ఈ లాకు ముందు అడ్డుగా పడిపోయింది. దీంతో నీటి తాకిడి లాకులకు లేకపోవడంతో సురక్షితంగా నిలబడింది.

**ఈ లాకు ద్వారా 1,04,934 ఎకరాల సాగు**

చొప్పెల్ల హెడ్ లాకు ద్వారా మెదటి పంటకు 1,04,934 ఎకరాలకు సాగునీటి సరఫరా జరుగుతుంది. రెండో పంటకు 94,500 ఏకరాలకు నీటి సరఫరా అందిస్తున్నారు.మొదటి పంటకు రోజుకు వెయ్యి నుండి 1300 వందల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తారు. రెండవ పంటకు పదహారు వందల క్యూసెక్కుల నీటిని విడుదల చేయాల్సి ఉంటుంది. ఒక క్యూసెక్కు నీటిని 70 ఎకరాలకు సరిపోయే విధంగా అప్పట్లో ఈ నీటిపారుదల వ్యవస్థను ఏర్పాటు చేసారు. ఈ లాకులు చాలా వరకు శిథిలావస్థలకు చేరుకున్నాయి. గేట్లు పూర్తిగా మరమత్తులకు వచ్చాయి. పడవల ప్రయాణానికి వీలుగా నిర్మించిన చాంబర్ గేట్లు పూర్తిగా చిల్లులు పడి నీరు కిందకపోతుంది.దీంతో ఇక్కడ నీటి సరఫరా అంచనాల లెక్కలు పూర్తిగా తప్పుతున్నాయి. ఏ సమయంలో.. ఏ కాలువకు ఎంతంత నీరు విడుదల చేయాలనే స్పష్టమైన లెక్కల విధానం ఉంటుంది. కానీ ఈ పడవ చాంబర్ ద్వారా లెక్కకట్ట లేకుండా నీరు వెళ్లిపోతుంది.దీంతో కొన్ని ప్రాంతాల రైతులకు సక్రమంగా నీరు అందడం లేదని ఆందోళన చెందుతున్నారు. ఇక లాకులు వద్ద పనిచేసే ఉద్యోగులు, సిబ్బంది సంఖ్యను ఘనంగా తగ్గించేశారు. తప్పని పరిస్థితుల్లో లాకు సూపర్డెంటెంట్ పోస్ట్ తప్ప మిగిలినవి అంతంత మాత్రమే.గతంలో పనిచేసే వారందరికీ అక్కడే నివసం ఉండేందుకు క్వార్టర్స్ ఉండేవి. ఇప్పుడు అవన్నీ శిథిలావస్థలో ఉన్నాయి.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ లాకులను అభివృద్ధి పరచాలని రైతులు వేడుకొంటున్నారు.

# ఆసీలు ఫుల్... రైతులకు సౌకర్యాలు నిల్



## ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు కేవీ రమణ.

అక్షర విజేత, అనకాపల్లి జిల్లా,దేవరాపల్లి :

దేవరపల్లి హెూల్సేల్ కూరగాయల మార్కెట్ కు(రైతు బజార్) సుమారు 100 సంవత్సరాల చరిత్ర ఉందని,మన ఉత్తరాంధ్ర జిల్లాలలో మంచి పేరున్న మార్కెట్ అని, దేవరాపల్లి వంకాయలకు ఇతర రాష్ట్రాలలో కూడా మంచి పేరు ఉందని, దేవరాపల్లి మండలమే కాక వేపాడ, అనంతగిరి మండలాల నుండి రైతులు పండించిన కూరగాయలను ఈ మార్కెట్కు తీసుకుని వచ్చి అమ్ముకుంటారని ఈ మార్కెట్ వలన దేవరాపల్లి గ్రామపంచాయతీకి ప్రతి ఏడాది ఆశీల రూపంలో లక్షల ఆదాయం వస్తుందని కానీ పంచాయతీ పాలకవర్గం ఈ మార్కెట్ కు వచ్చిన రైతులకు కనీస సౌకర్యాలు కల్పించలేదనీ అటువంటప్పుడు రైతుల నుంచి ఆశల రూపంలో లక్షల రూపాయలు వసూలు చేయడం దేనికని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కేవీ రమణ అన్నారు. ఈ మార్కెట్ కు వస్తున్న రైతులు వర్షానికి తడుస్తూ ఎండకి ఎండుతూ మార్కెట్లో చాలా ఇబ్బందులు పడుతున్నారని మార్కెట్ దగ్గర కనీసం తాగడానికి మంచినీరు కానీ, వర్షానికి తడవకుండా ఉండటానికి రేకులు షెడ్లు కానీ ఏర్పాటు చేయలేని దుర్భరమైన స్థితిలో పంచాయతీ అధికారులు, పంచాయతీ పాలకవర్గం ఉండడం అత్యంత దారుణమని, లక్షల ఆదాయం రైతుల నుండి ఆసీల రూపంలో వసూలు చేస్తూ కనీస సౌకర్యాలు కల్పించకపోవడం చూస్తూ ఉంటే రైతులు ప్రశ్నించరనే ధైర్యం అధికారుల్లోనూ పంచాయతీ పాలకవర్గాల్లోను కనిపిస్తుందని,ఇప్పటికైనా పంచాయతీ



పాలకవర్గం, అధికారులు స్పందించి రైతులకు కనీస సౌకర్యాలు కల్పించుకుంటే రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని, ఈ సమస్యను వెంటనే పరిష్కరించుకుంటే



ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో రైతులు తరఫున ఈ సమస్యను జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్తామని కె.వి రమణ అన్నారు.

# జిల్లాలో విస్తృతంగా పర్యటించిన రాష్ట్ర మహిళా కమీషన్ చైర్మన్ డా. రాయపాటి శైలజ..

**ఏలూరు వన్ స్టాప్ సెంటర్ ను తనిఖీ చేసిన మహిళా కమీషన్ చైర్మన్..**

అక్షరవిజేత., ఏలూరు:–

పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తూ బాధితులకు సత్వరమే న్యాయ పరిష్కారం జరిపేందుకు కృషి చేస్తామని రాష్ట్ర మహిళా కమీషన్ చైర్మన్ డా. రాయపాటి శైలజ అన్నారు. గురువారం ఏలూరు జిల్లాలో మహిళా కమీషన్ చైర్మన్ విస్త్రృతంగా పర్యటించారు. హనుమాన్ జంక్షన్ లోని శక్తిసదన్, ముసునూరు గురుకుల పాఠశాలను పరిశీలించారు. అనంతరం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలోవున్న వన్ స్టాప్ సెంటర్ ను తనిఖీ చేశారు. ప్రతి జిల్లాలో ఏర్పాటుచేసిన ప్రిమారిటల్ కమ్యూనికేషన్ సెంటర్ ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. తదుపరి టిటిడి కళ్యాణమండపం వద్దనున్న వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ ను సందర్శించారు. బాధిత మహిళల సహాయంకోసం ఏర్పాటు చేసిన వన్ స్టాప్ సెంటర్ లో మెరుగైన సేవలు అందించాలని సంబంధిత అధికారులకు ఆమె దిశా, నిర్దేశం చేశారు. వన్ స్టాప్ సెంటర్ తనిఖీ సమయంలో సెంటర్ ద్వారా ప్రజలకు అందుతున్న వివిధ రకాల సేవలపై ఆమె ఆరాతీశారు. నమోదవుతున్న కేసుల రిజిస్టరు, వైద్య సదుపాయం, తదితర అంశాలను పరిశీలించారు. మహిళలు ఎదుర్కొనే వివిధ రకాల హింసలపై ఒకేచోట అన్నిసేవలు అందించడానికి వన్ స్టాప్ సెంటర్ వెన్నెముకలాంటిదని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలకు అన్యాయం జరగకూడదనేదే కూటమి ప్రభుత్వ ద్యేయమని ఆమె స్పష్టం చేశారు. ఒకవేళ అన్యాయం జరిగితే దోషులకు అదే ఆఖరిరోజని ఆమె పేర్కొంటూ దోషులకు శిక్ష పడే విధంగా పోలీస్ వారికి కూటమి ప్రభుత్వం పూర్తి స్వచ్ఛనిచ్చిందన్నారు. సోషల్ మీడియా వేదికగాఎవరైనా మహిళలపై అసభ్యకర పోస్టులు పెడితే వారిపై శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మహిళా సాధికారితే ధ్యేయంగా పనిచేస్తూ సమాజంలో మహిళలపై జరుగుతున్న వివిధ రకాల దాడులను, అఘాయిత్యాలను నిరోధించేందుకు కమీషన్ కృషి చేస్తుందన్నారు. వన్ స్టాప్ సెంటర్ ద్వారా సేవలు పొందేందుకు, ఫిర్యాదులు అందించేందుకు 181 హెల్ప్ లైన్ ను సంప్రదించవచ్చున్నారు. సమాజంలో యువతలు ఎక్కువగా మోసపూరిత మాటలు సోషల్ మీడియాకు ప్రభావితులై అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. గృహహింస, వేదింపులు, మహిళల అక్రమ రవాణా, వరకట్న వేదింపులు, సైబర్ నేరాలు, కిడ్నాప్, బాల్యవివాహాలు, తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించామన్నారు. కేసులు తగ్గించే విధంగా సంబంధిత సిబ్బంది అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. హనుమాన్ జంక్షన్ లో శక్తిసదన్ లో వుండే బాధిత మహిలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర నిధులతో మహిళా ఉపాధి అవకాశాలు, అవసరమైన సహాయం అందించడం జరుగుతుందన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ బి. సుజాత, నోడల్ అధికారి స్వరాజ్య లక్ష్మి, సిడిపివో రాజశేఖర్, ఈవో మల్లిక, సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ నిర్మల, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం. సుబ్బారావు, తహశీల్దారు గాయిత్రీ తదితరులు పాల్గొన్నారు.



# జివో నెంబరు 51ను రద్దు చేయాలి





## -పెద్ద ఎత్తున ఆదివాసీల నిరసన.
## -ఎంతటి వారైనా తరిమి కొడతాం



అక్షర విజేత,అల్లూరి జిల్లా అనంతగిరి:
అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం పెదకోట ఎరియాలో హైడ్రో పవర్ ప్లాంట్లుకు నిర్మాణానికి ప్రభుత్వ ఇచ్చిన జీవో నెంబరు 51ను వెంటనే రద్దు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆనంతగిరి జడ్పీటీసీ దీసరి గంగరాజు,అనకాపల్లి జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న సిపిఎం అనంతగిరి మండల నాయకుడు ఎస్ నాగులు తదితరులు పెదకోట ప్రాంతంలో హైడ్రోపవర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టే ప్రాంతాన్ని స్థానిక గిరిజనులతో కలిసి పరిశీలించి జోరు వర్షాన్ని సైతం లెక్క చేయకుండా వందలాది మంది గిరిజనులు పెద్ద ఎత్తున ఆందోళన చేసి అనంతరం,జివో 51 కాపీని దగ్ధం చేసారు,కేబినెట్ నిర్ణయం తీసు కోవడాన్ని 51జి.ఓ ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసారు,

రాష్ట్రంలో న్యూ అండ్ రెన్యూ వబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ (ఎన్.ఆర్.ఇ.డి.సి.ఎ.పి) ద్వారా పెదకోట ఎరియాలో 800 మేగవాట్లు ఉన్న దాన్ని 1800 మేగవాట్లుకు,పెంచడం పై అగ్రహారం వ్యక్తం చేశారు పెదకోట ఎరియా రేగులపాలెం,ప్రాంతంలోని రైవాడ చింతలపూడి మారిక మధ్య లో 900 సామర్థ్యంతో లిఫ్టడ్ పంప్ట్ డ్ స్టోరేజి పవర్ ప్రాజెక్టులకు 2019 నుండి 2025 మధ్య రాష్ట్ర ప్రభుత్వాలు అను మతులు మంజూరు చేసాయని తెలిపారు.

ఏజెన్సీ,ప్రాంతాలలో-రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లోని ఆదివాసీలను, ఇతర పేదలను వారి ఆవాసాల నుంచి వెళ్ల గొట్టేందుకు తీవ్ర మైన ప్రయత్నం చేయడం దారుణ మన్నారు, పెదకోట ఎరియాలో అత్యదిక గ్రామాలను ఖాళీ చేయించే పని అదాని మనుషులు పూనుకున్నారని తెలిపారు,దీన్ని ఒక ప్రక్కనుండి గిరిజనులు ప్రతిఘటిస్తున్నారని తెలిపారు, గిరిజనులు పోరాటాలను వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వ కేబినెట్ అమోదం ఇవ్వడం జివో నెంబరు 51 ను విడుదల చేయడం విడ్డూరంగా ఉందన్నారు పెదకోట ఎరియాలో 1,800 మేగవాట్లుకు సామర్థ్యంతో అనుమతులు ఇవ్వడాన్ని తప్పుపట్టారు,ఈ ప్రాంతంలోని అదాని మనుషులకు గిరిజనులకు ఘర్షణ జరిగే ప్రమాదం ఉందని దీనికి ప్రభుత్వమే పూర్తి బాద్యత వహించ వలసి ఉంటుందని తెలిపారు.

అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలో టోకురు పంచాయితీ చిట్టంపాడు హైడ్రో పవర్ ప్రోజెక్ట్,గుమ్మకోట పంచాయితీ గుజ్జెలి హైడ్రో పవర్ ప్రోజెక్ట్ సర్వే చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలు జారీ చేసి సర్వేలకు సిద్ధం అవుతున్నారు అడ్డు కొంటమన్ని హెచ్చరిస్తు న్నామన్నారు, విజయనగరం జిల్లా,వేపాడ మండలం,మారిక,దేవరాపల్లి మండలం చింతలపూడి పంచాయతీ శారదా నదిపైన ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వడం రైవాడ ఆయకట్టు రైతులకు విశాఖ ప్రజల త్రాగు నీటి అవసారాలుకు తీవ్రమైన విఘతం కలిగిస్తుందని ఆగ్రహాం వ్యక్తం చేసారు, మరోవైపు గ్రామసభ 1/70 చట్టం, పీ.స.చట్టం అటవీ హక్కులు చట్టాన్ని, ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో వర్తించే వివిధ రాజ్యాంగ నిబంధనలను బహిరంగంగా ధిక్కరిస్తూ ఈ ప్రాజెక్టులకు అనుమతించిన తీరు తీవ్ర ఆందోళనకు గురి చేస్తోందని తెలిపారు వీటిలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీల షెడ్యూల్డ్ ప్రాంతాలకు పొడిగింపు నియమాలు (పెసా), అటవీ హక్కుల చట్టం(ఎఫ్.ఆర్.ఏ) ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా పీసా చట్టంలోని సెక్షన్ 5 ప్రకారం ఏదైనా భూసే కరణకు ముందు, ప్రభుత్వం వివరణాత్మక ప్రాజెక్ట్ సమాచారాన్ని మండల ప్రజా పరిషత్‌కి సమర్పించాలి. ఈ సమాచారంలో సమగ్ర ప్రాజెక్ట్ రూపు రేఖలు,సామాజిక ప్రభావాలు, భూసేకరణ ప్రత్యేకతలు,కొత్త స్థిర నివాసుల గురించి సమాచారం,వారి తెగలపై సామాజిక ప్రభావం,ప్రభావిత వర్గాలకు ప్రతి పాదిత పరిహారం వంటివి ఉండాలని తెలిపారు. అప్పుడు ఎంపిపి చట్ట బద్ధంగా ప్రభావిత గ్రామ పంచాయతీ, గ్రామ సభలతో సంప్రదించి వారి అంచనాలు, సిఫార్సులను సేకరించాలి. ఈసంప్రదింపుల తర్వాత, ఎం.పి.పి ఈ సిఫార్సులను ఏకీకృతం చేసి, భూసేకరణ అధికారికి తుది సిఫార్సును సమర్పించాలి. వారు ఈ సిఫార్సులకు కట్టుబడి ఉండాలి తెలిపారు. లేదా తేడా చేస్తే వివరణాత్మక రాతపూర్వక సమాధానం అందించాలి. ఎఫ్.ఆర్.ఏ లోని సెక్షన్ 6, వ్యక్తిగత, కమ్యూనిటీ అటవీ హక్కులను నిర్ణయించే ప్రక్రియను ప్రారంభించడానికి, పర్య వేక్షించడానికి గ్రామసభను ప్రాథమిక అధికారంగా స్పష్టంగా పేర్కొంటుంది. అటవీ భూమిని లేదా అటవీ నివాసుల హక్కులను ప్రభావితం చేసే ఏదైనా ప్రాజెక్ట్ ప్రారంభం నుండే గ్రామసభ పాల్గొనాలని అన్నారు ఎఫ్.ఆర్.ఏ



నిర్దే శిస్తుంది. అంతే కాకుండా, ఎఫ్.ఆర్.ఏ లోని సెక్షన్ 4(డి) కమ్యూనిటీ అటవీ వనరులనునియంత్రించడానికి, వన్య ప్రాణులు-జీవ వైవిధ్య రక్షణకు సంబంధించి నిర్ణయాలు తీసుకోవడానికి గ్రామసభ అధికారాన్ని బలోపేతం చేస్తుందని తెలిపారు ఆదివాసీ తెగలు, కంపెనీలైన వాటాదారులు ఈ నిర్ణయాలకు కట్టుబడి ఉండాలని నిర్దేశిస్తుంది. ఈ సంప్రదింపుల ప్రక్రియను పూర్తిగా దాట వేశారని తెలిపారు. ఈ పి.ఎస్.పి లకు సంబంధించి, ఎటువంటి సమాచారం అందించబడ లేదన్నారు. దీనిపై ఇప్పటివరకు ఎటువంటి చర్చ జరగలేదన్నారు. పార దర్శకత లేదని తెలిపారు ఈప్రాంతాల్లోని ఆదివాసీలకు ఉద్దేశ పూర్వకంగా దీన్ని గోప్యంగా ఇన్నేళ్లు ఉంచి. ఆదివాసీ తెగల నుండి సంప్రదింపులు,సమ్మతి లేకపోక పోయిన,షెడ్యూల్డ్ ప్రాంతాలలో భూమిని లీజుకు ఇవ్వడం ఆంధ్రప్రదేశ్ భూ బదిలీ నియంత్రణ (ఎల్.టి.ఆర్) చట్టం ద్వారా నిషేధం. షెడ్యూల్డ్ ప్రాంతాలలో ప్రైవేట్ సంస్థలు ప్రాజెక్టులను చేపట్ట లేవని సుప్రీంకోర్టు 1997 సమతా కేసులో పేర్కొంది.

అంతే కాకుండా, ఇది చట్టబద్ధమైన అవసరం అయినప్పటికీ, గిరిజన సలహా మండలి (టి.ఎ.సి)లో ఈ ప్రాజెక్టులపై చర్చ, ముందస్తు సంప్రదింపులు జరపడానికి ప్రభుత్వం పట్టించు కోలేదన్నారు. ఇప్పటికీ టి.ఎ.సి ని నియ మించలేదన్నారు ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ వల్ల కలిగే భారీ స్థాన భ్రమనం గురించి, ఆదివాసీ తెగ వర్గాల జీవనోపాధిని కోల్పోయే అవకాశం ఉందన్నారు భూసేకరణ సమస్యకు మించి,స్థానిక నీటి వనరులపై ప్రాజెక్టులు ఆధార పడటం వలన నీటి భద్రత గురించి, ఈ వనరులపై ఆధారపడిన ఆదివాసీ తెగలు, దిగువ రైవాడ లాంటి బారి ప్రాజెక్టు క్రిందన ఉన్న వేలాది ఎకారాలు ఆయకట్టు రైతులపై దాని సామాజిక ప్రభావం గురించి తీవ్రమైన ఆందోళనలు తలెత్తుతాయని. విటిని నిలుపుదల చేయకపోతే బావితరాలకు తీవ్రమైన ప్రమాదం ఎర్పడుతుందని తెలిపారు, చింతలపూడి మారిక మద్య లో అదాని గ్రూపు సంస్థలు మారిక చింతలపూడి గ్రామాలను కాలిచెయించే ప్రయత్నం ముమ్మరం చేశాయని దీన్ని మారిక గ్రామప్రజు సామాజిక ఆర్ధిక సర్వే ను అడ్డు కున్నారని వారి స్ఫూర్తితో రైవాడ ఆయకట్టు రైతులు పోరాటానికి సిద్ధం కావాలని లెదంటె రైవాడ ఆయకట్టు భూములు పూర్తిగా బీడు బారి పోతాయని తెలిపారు, వెంటనే 51 ని రద్దు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పెదకోట ఎంపిటిసి సిరగం శ్రావణి, సోముల చిన ఎర్రయ్య, సోముల దేముడు,నారంగి సింహచలం,గోల్లూరి అనంద్, సప్పి దేముడు, గల్లూరి గోవిందు,గుంటా గోవిందు, జన్ని ఈశ్వరావు, జన్ని వెంకటరావుతో పాటు
గిరిజన సంఘం నాయకులు నరాజీ సురేష్ బాబు, కె.భాస్కర్ అదిక సంఖ్యలో గిరిజనులు పాల్గోన్నారు,

# రైవాడ ఉసురు తీసెస్తున్నారు

అక్షర విజేత, అనకాపల్లి జిల్లా, దేవరాపల్లి:
రైవాడ రిజర్వేయరు క్యాచ్ మెంట్ ఎరియా లో అదాని హైడ్రోపవర్ ప్లాంటుకు అనుమతులు ఇచ్చి రైవాడ ప్రాజెక్టు ఉసురు తీసెస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న పేర్కొన్నారు. సిపిఎం అద్వర్యంలో గురువారం దేవరాపల్లి లో రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వం ఇచ్చిన జీవో కాపీని తగల బెట్టారు,అనంతరం వారు మాట్లాడారు ఉమ్మడి విశాఖ జిల్లాలో అత్యంత కీలకమైన రైవాడ ప్రాజెక్టు అని తెలిపారు, ఒకప్పుడు విశాఖ స్టీల్ ప్లాంట్ నిర్మాణం కోరకు ఉపయోగ పడిందన్నారు తరువాత ఇప్పుడు విశాఖపట్నం ప్రజలకు ఐదున్నర లక్షలు మంది త్రాగునీటి అవసారాలు తీరుస్తుందని తెలిపారు, దీంతో దేవరాపల్లి కోటపాడు చోడవరం మునగపాక యలమంచిలి రాంబిల్లి వరకు వేలాది ఎకారాలకు సాగునీరు అందిస్తుందని తెలిపారు,

అటువంటి ప్రాజెక్టు క్యాచ్ మెంట్ ఎరియా అయిన,పెదకోట తముటపు గెడ్డ వద్ద 1800 మేగవాట్లు ఇటు చింతలపూడి పంచాయతీ పరిదిలో శారదా నదిపై 900 మెగావాట్లుకు అదాని హైడ్రోపవర్ ప్లాంట్లు నిర్మాణానికి జీవో నెంబర్ 51 ని విడుదల చేసిందన్నారు, భవిష్యత్ లో రైవాడ ఆయకట్టు,రైతులు పరిస్థితి అగమ్యగోచరంగా మారబో తుందని తెలిపారు,రాష్ట్రంలో న్యూ అండ్ రెన్యూ వబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్(ఎన్.ఆర్.ఇ.డి.సి.ఎ.పి) ద్వారా లిఫ్ట్ పంపుడు స్టోరేజి పవర్ ప్రాజెక్టులకు 2019 నుండి 2025 మధ్య రాష్ట్ర ప్రభుత్వాలు అను మతులు మంజూరు చేసాయని. తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలలో-రాజ్యాంగం లోని ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లోని ఆదివాసీలను,ఇతర పేదలను వారి ఆవాసాల నుంచి వెళ్ల గొట్టేందుకు తీవ్ర ప్రయత్నం చేయడం దారుణ మన్నారు,దీన్ని ఒక ప్రక్కనుండి గిరిజనులు ప్రతిఘటిస్తున్నారని తెలిపారు,
గిరిజనులు పోరాటాలను వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వ కేబినెట్ అమోదం ఇవ్వడం జివో నెంబరు 51 ను విడుదల చేయం విడ్డూరంగా ఉందన్నారు వీటిలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీల షెడ్యూల్డ్ ప్రాంతాలకు పొడిగింపు నియమాలు (పెసా), అటవీ హక్కుల చట్టం (ఎఫ్.ఆర్.ఏ) ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా పీసా చట్టంలోని సెక్షన్ 5 ప్రకారం ఏదైనా భూసే కరణకు ముందు, ప్రభుత్వం వివరణాత్మక ప్రాజెక్ట్ సమాచారాన్ని మండల ప్రజా పరిషత్‌కి సమర్పించాలి.
ఈ సమాచారంలో సమగ్ర ప్రాజెక్ట్ రూపు రేఖలు,సామాజిక ప్రభావాలు, భూసేకరణ ప్రత్యేకతలు,కొత్త స్థిర నివాసుల గురించి




సమాచారం,వారి తెగలపై సామాజిక ప్రభావం,ప్రభావిత వర్గాలకు ప్రతి పాదిత పరిహారం వంటివి ఉండాలని తెలిపారు.
ఎఫ్.ఆర్.ఏ లోని సెక్షన్ 6, వ్యక్తిగత, కమ్యూనిటీ అటవీ హక్కులను నిర్ణయించే ప్రక్రియను ప్రారంభించడానికి, పర్య వేక్షించడానికి గ్రామసభను ప్రాథమిక అధికారంగా స్పష్టంగా పేర్కొంటుంది. అటవీ భూమిని లేదా అటవీ నివాసుల హక్కులను ప్రభావితం చేసే ఏదైనా ప్రాజెక్ట్ ప్రారంభం నుండే గ్రామసభ పాల్గొనాలని అన్నారు ఎఫ్.ఆర్.ఏ నిర్దే శిస్తుంది. అంతే కాకుండా, ఎఫ్.ఆర్.ఏ లోని సెక్షన్ 4(డి) కమ్యూనిటీ అటవీ వనరులను నియంత్రించడానికి, వన్యప్రాణులు-జీవ వైవిధ్య రక్షణకు సంబంధించి నిర్ణయాలు తీసుకోవడానికి గ్రామసభ అధికారాన్ని బలోపేతం చేస్తుందని తెలిపారు ఆదివాసీ తెగలు, కంపెనీలైన వాటాదారులు ఈ నిర్ణయాలకు కట్టుబడి ఉండాలని నిర్దేశిస్తుంది. ఈ సంప్రదింపుల ప్రక్రియను పూర్తిగా దాట వేశారని తెలిపారు.
ఈ పి.ఎస్.పి లకు సంబంధించి, ఎటువంటి సమాచారం అందించ బడ లేదన్నారు. దీనిపై ఇప్పటివరకు ఎటువంటి చర్చ జరగలేదన్నారు. షెడ్యూల్డ్ ప్రాంతాలలో భూమిని లీజుకు ఇవ్వడం ఆంధ్రప్రదేశ్ భూ బదిలీ నియంత్రణ (ఎల్.టి.ఆర్)చట్టం ద్వారా నిషేధం. షెడ్యూల్డ్ ప్రాంతాలలో ప్రైవేట్ సంస్థలు ప్రాజెక్టులను చేపట్ట లేవని సుప్రీంకోర్టు 1997 సమతా కేసులో పేర్కొందన్నారు అంతే కాకుండా, ఇది చట్టబద్ధమైన అవసరం అయినప్పటికీ, గిరిజన సలహా మండలి (టి.ఎ.సి)లో ఈ ప్రాజెక్టులపై చర్చ, ముందస్తు సంప్రదింపులు జరపడానికి ప్రభుత్వం పట్టించు కోలేదన్నారు.

ఇప్పటికీ టి.ఎ.సి ని నియ మించలేదన్నారు ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ వల్ల కలిగే భారీ స్థాన భ్రమనం గురించి, ఆదివాసీ తెగ వర్గాల జీవనోపాధిని కోల్పోయే అవకాశం ఉందన్నారు భూసేకరణ సమస్యకు మించి,స్థానిక నీటి వనరులపై ప్రాజెక్టు ఆధార పడటం వలన నీటి భద్రత గురించి, ఈ వనరులపై ఆధారపడిన ఆదివాసీ తెగలు, దిగువ రైవాడ లాంటి బారి ప్రాజెక్టు క్రిందన ఉన్న వేలాది ఎకారాలు ఆయకట్టు రైతులపై దాని సామాజిక ప్రభావం గురించి తీవ్రమైన ఆందోళనలు తలెత్తుతాయని. విటిని నిలుపుదల చేయకపోతే బావితరాలకు తీవ్రమైన ప్రమాదం ఎర్పడుతుందని తెలిపారు, చింతలపూడి మారిక మద్య లో అదాని గ్రూపు సంస్థలు మారిక చింతలపూడి గ్రామాలను కాలిచెయించే ప్రయత్నం ముమ్మరం చేశాయని దీన్ని మారిక గ్రామప్రజు సామాజిక ఆర్ధిక సర్వే ను అడ్డు కున్నారని వారి స్ఫూర్తితో రైవాడ ఆయకట్టు రైతులు పోరాటానికి సిద్ధం కావాలని లెదంటె రైవాడ ఆయకట్టు భూములు పూర్తిగా బీడు బారి పోతాయని తెలిపారు,వెంటనే 51 ని రద్దు చేయాలని కేబినెట్ అమోదాన్ని రద్దు చేయాలని రైవాడ ప్రాజెక్టు ఉసురు తీయొద్దని డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బిటి దోర క్రిసన్యాసినాయుడు వేచలపు దోంగబాబు జానాసన్నిబాబు జె ఈశ్వరావు, జన్నిదేము,
జె పోతురాజు, గూట్లదేముడు,
జె దేముడు, బి నాగేశ్వరరావు,రామాక్రిష్ణ,
టి శంకర్,సిహెచ్ చిన దేముడుతో పాటు అధిక సంఖ్యలో పార్టీ శ్రేనులు పాల్గోన్నారు.



## అన్ని రోగాలకు ఆరోగ్యశ్రీ వర్తింపజేయాలి..
## -ఎమ్మెల్యే అంజిబాబు.....

అక్షరవిజేత,భీమవరం :
కొన్ని రోగాలకే కాకుండా అన్ని రోగాలకు ఆరోగ్యశ్రీ వర్తింపజేయాలని ప్రభుత్వానికి సూచిస్తానని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు (అంజిబాబు) అన్నారు. పెద అమిరంలోని ఆర్ కన్వేషన్ హాల్లో ఐఎంఏ అధ్వర్యంలో మంగళవారం రాత్రి జరిగిన డాక్టర్స్ డేలో ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడారు. ప్రతి డాక్టర్లు కూడా నెలలో రెండు ఉచిత మెడికల్ క్యాంప్ లను ఏర్పాటు చేయాలన్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించే బాధ్యత వైద్యులపైనే ఉందని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. సమాజ సేవ చేయ డం ద్వారా రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ వైద్యులు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని, రోగుల్ని యధాస్థితికి తీసుకువచ్చి సంపూర్ణ ఆరోగ్యవంతుడిని చేసే శక్తి ఒక్క వైద్యులకు మాత్రమే ఉందని అన్నారు. వైద్యులపై విశ్వాసం, నమ్మకం ఉన్నప్పుడే రోగి త్వరగా కోలుకుంటాడని అన్నారు. అనంతరం సీనియర్ వైద్యులను సత్కరించారు.

## తప్పిపోయిన యువకుడిని కుటుంబ సభ్యులకు అప్పగించిన. మంత్రాలయం ఎస్సై. శివాంజల్

అక్షర విజేత మంత్రాలయం
మంత్రాలయం మండలం చెట్నహల్లి గ్రామనికి చెందిన నారాయణ అనే వ్యక్తి మతిస్థిమితం లేక ఐదేళ్ల క్రితం తప్పిపోయాడు. ఎస్సై. శివాంజల్ వివరాలు మేరకు అతడు రైలులో జమ్మూకశ్మీర్ కు వెళ్ళాడు. ఇటీవల యుద్ధ సమయం లో అక్కడ ఉన్నటువంటి పోలీసులు అతడి ని గుర్తించారు. వివరాలు ఆరా తీసి మంత్రాలయనికి చెందిన. నారాయణ అనే వ్యక్తి గా గుర్తించారు. మంత్రాలయం ఎస్సై శివాంజల్ గురువారం అతని కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది..



# రెండవ రోజు కొనసాగిన సుపరిపాలనలో తొలి అడుగు

## -కూటమి పాలన పట్ల ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. టీడీపి ఇంచార్జ్.ఎన్. రాఘువేంద్ర రెడ్డి.

అక్షర విజేత మంత్రాలయం కూటమి ప్రభుత్వం చేపట్టిన సుపరిపాలనలో - తొలి అడుగు కార్యక్రమములో ఈరోజు కౌతాళం మండలం నందు ఎరిగేరి గ్రామములో చేపట్టడం జరిగినది. టీడీపీ ఇంచార్జ్ ఇంటింటికి వెళుతూ ప్రభుత్వ కార్యక్రమాలు వివరించి, ఏడాదిలో ఏం చేశారో, భవిష్యత్తులో ఏం చేస్తారో అనే అంశాలను ప్రజలకు వివరించారు. ప్రజాప్రతినిధులు కరపత్రాలు పంచుతూ ఇంటింటికి తిరగి, సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కూటమి పాలనపట్ల ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వస్తోందని చెప్పారు. ఐదేళ్ల పాలనలో జగన్ దోచుకోవడం దాచుకోవడం తప్ప చేసిందేమీ లేదని మంత్రాలయం తెదేపా ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి. ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ఈ కార్యక్రమములో సతీష్ నాయుడు,సురేష్ నాయుడు, టీబి ఎల్ ఎల్ సి చైర్మన్ టిప్పు సుల్తాన్,సాయిబాబా, అడివప్ప గౌడ్, సుబ్రమణ్య రాజు సొసైటీ బ్యాంకు చైర్మన్ వెంకటపతిరాజు,రామలింగ,సౌద్రి బసవరాజు,వల్లూరి పట్టాభి,డా”రాజానందు,యువ నాయకులు మరియు గ్రామ నాయకులు రామాంజులు బసవరాజు,గిడ్డయ్య,భీమన్న,వీరేష్,డేవిడ్,జాకీర్, నాగరాజు,అంజి సురేష్,రామలింగ మొదలగు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సంక్షేమ పాలనతో ప్రజల్లో సంతృప్తి చూపుతున్న ఎమ్మెల్యే డా. బివి. జయ నాగేశ్వర్ రెడ్డి

**- జగన్ పాలనతో నష్టపోయిన ప్రజలు - చంద్రబాబు తోనే అభివృద్ధి సాధ్యం**

**- ఎంతమంది పిల్లలు ఉన్నా అంతమందికి తల్లికి వందనం అందించారు**

**- రైతులకు నాణ్యమైన యూరియా అందిస్తాం - ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి**

అక్షరవిజేత,ఎమ్మిగనూరు :
కూటమి ప్రభుత్వం సంక్షేమ పాలతో రాష్ట్ర ప్రజలందరూ సంతృప్తిగా ఉన్నారని, భావితరాల భవిష్యత్తు కోసం సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి. పేర్కొన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని 19వ వార్డు ఇంద్ర నగర్ లో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి. పర్యటించారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం ఏమి చేసిందో ప్రజలకు కరపత్రాలను అందించి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ మాట్లాడుతూ సుపరిపాలన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, పింఛన్ల పెంపు వంటి కార్యక్రమాలు అమలు చేశామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఎంతమంది పిల్లలు ఉన్నా అంతమందికి తల్లికి వందనం నగదు అందించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. గత ఎమ్మెల్యే గాజుల ప్రాజెక్టు ఒక చుక్క నీరు తెచ్చిన పరిస్థితి లేదని, ఏడది కాలంలో నిండుకుండల నింపి పెట్టడం జరిగిందన్నారు. మరో నాలుగేళ్లలో మరిన్ని మంచి సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలకు ముందుకు వస్తామని తెలిపారు. గాజులదిన్నె ప్రాజెక్టు ద్వారా పట్టణానికి 24 గంటలపాటు తాగునీరు అందించి కార్యక్రమాన్ని శ్రీకారం చూడుతున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు త్వరలోనే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రైతులకు అన్నదాత సుఖీభవ, నిరుద్యోగ భృతి అందిస్తున్నామని



తెలిపారు. అలాగే నియోజకవర్గ పరిధిలోని సొసైటీల ద్వారా నాణ్యమైన యూరియా అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం రైతులకు యూరియా ఎలాంటి కొరత లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు శ్రీరాములు, పట్టణ అధ్యక్షుడు మాచాని మహేష్, పార్టీ కౌన్సిలర్లు, ఇంచార్జిలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వచ్చే నెలాఖరు నాటికి హెూం స్టేల నిర్మాణాలు పూర్తి చేయండి

**జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్**





అక్షర విజేత,పాడేరు:
వచ్చే నెలాఖరు నాటికి హెూం స్టేల నిర్మాణాలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ . ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ నుండి హెూం స్టేల ఏర్పాట్లపై టూరిజం కమిటీ సభ్యులు, ఎంపిడి ఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ హెూం స్టేల కోసం గుర్తించిన గృహాలు లో కనీస వసతులు సమకూర్చాలని సూచించారు. పర్యాటకులకు వసతి తో పాటు అల్పాహారం, భోజన సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. హెూమ్ స్టేలలో రన్నింగ్ వాటర్, వాష్ రూంలు, విద్యుత్తు, దోమల నియంత్ర ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేసారు. పర్యాటలకులకు హెూమ్ స్టే ప్యాకేజి అందించడానికి ప్రణాళికలు తయారు చేయాలన్నారు. ఎం.పి.డి. ఓ, తాహాశీల్దారు, ఇంజనీరింగ్ అధికారులు, పోలీసులతో మండల స్థాయిలో టూరిజం కమిటీలు ఏర్పాటు చేసి గ్రామాలలో హెూం స్టేల ఏర్పాట్లపై సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. ఒక సారి ఉపమోగించే ప్లాస్టిక్ నిషేదానికి పటిష్ట మైన చర్యలు చేపట్టాలన్నారు. పర్యాటక ప్రాంతాలలో ప్లాస్టిక్ వస్తువులు, వాటర్ బాటిల్స్, ప్లాస్టిక్ కవర్లను నియంత్రించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పాడిరు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ (పర్చవల్), జిల్లా పర్యాటక అధికారి జి. దాసు, డిఆర్ డిఏ పిడి వి.మురళి, డివిజినల్ పంచాయతీ అధికారి పి. ఎస్ కుమార్, సిపి ఓ, పివి ఎల్. ప్రసాద్, ఎపి ఎఫ్ఎసి డి ఎం జి. కృష్ణబాబు, పలువురు తాహాశీల్దారులు ఎంపిడి ఓలు తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన' వీరమల్లు'ట్రైలర్



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: ప్రముఖ సినీనటుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం ట్రైలర్ను తాడేపల్లిగూడెం శ్రీ శ్రీ సినిమా కాంప్లెక్స్ లో గురువారం ప్రదర్శించారు. ఈ ట్రైలర్ అభిమాను లను ఎంతగానో అలరించింది. స్థానిక శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ తనయుడు జనసేన యువనేత రాజేష్ అభిమాన సమక్షంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు పాలూరి వెంకటేశ్వరరావు , ప్రభాస్ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు నేలపాల దినేష్ , చిరంజీవి యువత రాష్ట్ర కార్యదర్శి గట్టు గోపికృష్ణ , పశ్చిమగోదావరి జిల్లా చిరంజీవి యువత అధికార ప్రతినిధి ఎంద్రపాటి రాజు, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి, మద్దాల మణికుమార్ , తాడేపల్లిగూడెం చిరంజీవి యువత నియోజవర్గ కన్వీనర్ రౌతు సోమరాజు , పెంటపాడు మండల అధ్యక్షుడు వల్ల బాబి గారు, నియోజవర్గ అధికార ప్రతినిధి సజ్జ సుబ్బు , మలపాక చిట్టి , చాపల రమేష్ , నేదురు స్వామి నాయుడు, థియేటర్ యాజమాన్యం, ఎన్ వి రమణ, చలంచర్ల హరిప్రసాద్ పాల్గొన్నారు

## ఆ రోడ్డుకు ఎమ్మెల్యే కృషి తొ మోక్షం -ఈ ప్రాంత ప్రజల హర్షం



అక్షర విజేత పెందుర్తి:: వేపగుంట నుండి పెనగాడి వెళ్లే రోడ్డు అత్యంత హీన దశకు చేరడంతో ఈ మార్గం గుండా పోయే వాహన చోదకులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు,పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు క్రృషి తొ విఎంఆర్డిఎ మరియు జివిఎంసి కలసి ఇరవై అడుగుల వెడల్పుతొ త్వరలొ ఈ రోడ్డు పునర్నిర్మాణం జరగబోతోంది,దీంతో ఈ ప్రాంత ప్రజలు ఎప్పటినుండో పరిష్కారం కాని సమస్యను మా ఎమ్మెల్యే తీర్చారంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## బిజెపి ఎపి నూతన అధ్యక్షుడు - మాధవ్‌కు ఘనస్వాగతం



అక్షర విజేత గోపాలపట్నం:: బిజెపి ఎపి నూతన అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ కు విశాఖ విమానాశ్రయం లో ఘనస్వాగతం లభించింది, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు గా బాధ్యతలు చేపట్టి మొదటి సారిగా విశాఖ వస్తున్న సందర్భంగా పార్టీ శ్రేణులు అభిమానులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు, విమానాశ్రయం నుండి భారివాహన ర్యాలీ తొ అభిమానులతొ కలసి నగరంలో గల పార్టీ ఆఫీసు తరలివెళ్లారు,దారీపొడుగునా అభిమానులు,కార్యకర్తలు పూలమాలలు వేస్తూ హారతులు పట్టారు.

## ఘనంగా శ్రీ ఉమా వర్ధిని నాగ లింగేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ మహెూత్సవం




రౌతులపూడి, అక్షర విజేత
కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శృంగవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా వర్ధిని నాగ లింగేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం స్వామి వారి కి ఆలయకమిటి, ఆలయ ప్రధాన అర్చకులు ఆకొండి నారాయణ మూర్తి శర్మ ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా రుద్రాభిషేకం శరభవరం రాజరాజేశ్వరి పీఠాధిపతి రామడుగుల మంజునాథ శర్మ చేతుల మీదుగా స్వామి వారికి ప్రత్యేక అలంకరణ అనంతరం స్వామి వారికి శాంతి మృత్యుంజయ హెూమం పండితులు దక్షిణమూర్తి ,గ్రామ పురోహితులు సత్తిపండు ఆధ్వర్యంలో స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు . ఈ కళ్యాణం లో స్వామి వారికి ఆలయ ఉప ఆలయాల దేవతలకు వస్త్రాలు సమర్పించి కళ్యాణం లో పాల్గొన్న రౌతులపూడి శ్రీ వల్లి క్లాత్ షాప్ నాని బాబు దంపతులకు కమిటీ వారు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# విద్యార్థుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు

**-విద్యార్థులు మరణాలు జరిగితే ఉపేక్షించను- ప్రతీ విద్యార్థికి వైద్య పరీక్షలు- విద్యార్థులకు హెల్త్ కేర్ కార్డులు నిర్వహణ**

**-జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్**

అక్షరవిజేత,పాడేరు :
గిరిజన విద్యార్థుల ఆరోగ్యంపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సంబంధిత అధికారులందరిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ హెచ్చరించారు. ఆశ్రమ పాఠశాలల విద్యార్ధినీ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని విద్యార్థులు అనారోగ్యంగా ఉంటే వెంటనే ఆసుపత్రికి తరలించి వైద్యం అందించాలన్నారు. ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వలన విద్యార్థులు మరణించకూడదన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యా శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, వైద్యారోగ్య శాఖ అధికారులతో విద్యార్థుల ఆరోగ్యంపై సమన్వయ సమావేశం నిర్వహించారు. జూమ్ కాన్ఫెరెన్సులో ఆశ్రమ పాఠశాలల, గురుకులాల ప్రధానోపాధ్యాయులు, పిహెచ్సి వైద్యాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్ని ఆసుపత్రులు, మందులు అందుబాటులో ఉన్నప్పటికి విద్యార్థులు మరణిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. విద్యార్థులు మరణిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆశ్రమ పాఠశాలల్లో స్కూల్ హెల్త్ కార్య క్రమాన్ని పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు.విద్యార్థుల హెల్త్ రికార్డుపై ఉపాధ్యాయులకు, వైద్యాధికారులకు అవగాహన ఉండటం లేదని అసంతృప్తి వ్యక్తం చేసారు. ప్రతీ నెలా ఆశ్రమ పాఠశాలల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రతీ నెలా నివేధికలు సమర్పించాలని సూచించారు. ఆశ్రమ పాఠశాలల్లో వైద్య శిబిరాలు నిర్వహణకు సూక్ష్మ కార్య చరణ ప్రణాళికలు తయారు చేయాలని చెప్పారు. ఆశ్రమాల్లో ప్రతీ విద్యార్థికి వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు.



ఆర్బి ఎస్కె పుస్తకంలో విద్యార్థి ఆరోగ్య వివరాలు సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. కాస్ టీచర్, వైద్యాధికారి, సూపర్ వైజరీ అధికారులు ఆర్ బి ఎస్ కె పుస్తకంలో సంతకం చేయకపోతే షోకాజ్ నోటీసు జారీ చేస్తామని హెచ్చరించారు. జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో మోనటరింగ్ సెల్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. విద్యార్థుల సికిల్ సెల్ ఎనిమియా పరీక్షలపై వైద్యాధికారులను ప్రశ్నించారు. గోమంగి మినీ గురుకులంలో ఎంత మందికి సికిల్సెల్ ఎనిమియా స్క్రీనింగ్ చేసారని ఎటువంటి మందులు ఇస్తున్నారని ఆరా తీసారు. సికల్ సెల్ ఎనిమియా పిల్లలకు అదనపు పోషకాహారం అందించాలని ఆదేశించారు. సికిల్ సెల్ ఎనిమియా పరీక్షలు అన్ని పాఠశాలలో ఈనెలాఖరు నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేసారు. ఆశ్రమపాఠశాలల్లో సిక్ రూం ఏర్పాటు చేయాలని సూచించారు. సిక్ రూం రిజిష్టరు ఏర్పాటు చేసి సిక్ రూంలో ఉన్న విద్యార్థుల వివరాలు, అందించిన మందులు వివరాలు నమోదు చేయాలన్నారు. సికిల్ సెల్ ఎనిమియా పిల్లలకు అదనపు పోషకాహారం అందించాలని తలిదండ్రులకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఆర్చరీ, రెజ్లింగ్, వాలీబాల్, అథ్లెటిక్స్, కబడ్డీ తదితర క్రీడలతో క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. 1100 మొబైల్ టవర్లు ఏర్పాటు చేసి కమ్యూనికేషన్ వ్యవస్థను పటిష్టం చేసామన్నారు. సిగ్నల్ అందుబాటులో ఉన్న చోట నుండి బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలని చెప్పారు. పాఠశాలలకు హాజరు వేయడానికి అవసరమై యంత్ర పరికరాలు సరఫరా చేయడం జరిగిందని వాటిని పాఠశాలల్లో ఏర్పాటు చేసి అటెండెన్సు వేయాలన్నారు. మూడు ఐటిడి ఏ ప్రాజెక్టు అధికారులు టీచర్ల అటెండున్సును పర్యవేక్షించాలని చెప్పారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు తక్కువగా ఉంటే ఎం ఇ ఓలపై చర్యలు తీసుకుంటామన్నారు. 4500 ?? విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించాల్సి ఉందన్నారు. ఈనెల 5 వ తేదీలో అందరిని పాఠశాలలో చేర్పించాలని ఆదేశించారు. పదిపాసైన విద్యార్థులను జూనియర్ కళాశాలల్లో చేర్పించాలన్నారు. తాగునీటి వనరులు క్లోరినేషన్ చేయాలని పంచాయతీ అధికారులకు ఆదేశాశాలు జారీ చేసామని జిల్లా కలెక్టర్ చెప్పారు.

కీటక జనిత వ్యాదుల నివారణకు ముందస్తు చర్యలు మలేరియా, డెంగ్యూ, చికెన్గున్యా జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. దోమల మందు పిచికారీ పనులు సక్రమంగా నిర్వహించాలని చెప్పారు. కీటకాలు వ్యాప్తి చేయకుండా వైద్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని చెప్పారు. వారపు సంతల్లో వైద్య సేవలు అందించాలన్నారు. మలేరియా నివారణపై అవగాహన కల్పించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచక పోతే సంబంధిత సిబ్బందిని వెంటనే విధులును తొలగించాలని ఆదేశించారు. జూలై 1 వ తేదీ నుండి ఆగస్టు 31 వరకు రెండవ విడత దోమల నివారణ మంది పిచికారీ పనులు చేపట్టడం జరగిందన్నారు. అందరూ సమన్వయంతో పని చేసి స్ప్రేయింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నివారణకు కార్యచరణ అమలు జిల్లా వైద్యాధికారి డా. టి. విశ్వేశ్వరనాయుడు మాట్లాడుతూ సీజనల్ వ్యాదులు నివారణకు నిర్దేశించిన కార్య చరణ ప్రణాళికలు పక్కాగా అమలు చేయాలన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి రోజు గ్రామాలలో పర్యటించి వైద్య సేవలు అందించాలని చెప్పారు. క్షేత్ర స్థాయి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రంపచోడవరం పి ఓ కె. సింహాచలం, జిల్లా విద్యాశాఖాధికారి పి. బ్రహ్మాజీరవు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. టి. విశ్వేశ్వర నాయుడు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎల్. రజని, డిసిహెచ్ ఎస్ డా. కె. లక్ష్మి, అదనపు జిల్లా వైద్యాధికారి డా. పి.ఎన్ ప్రతాప్, పి ఓ డిటిటి డా. భారతి, సికిల్ సెల ఎనీమియా నోడల్ అధికారి డా. బాజ్జి, జిల్లా మలేరియా అధికారి తులసి వైద్యాధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్ట్ 15 తర్వాత సంక్షేమం అమల్లో దేశంలో ఏపీనే టాప్ : ప్రత్తిపాటి.

- టీడీపీ శ్రేణులు, పార్టీ... ప్రభుత్వం తమకు మేలుచేయడం లేదనే అపోహ వీడాలి : ప్రత్తిపాటి.
- పార్టీ అధికారంలో ఉండి, ప్రజలకు సేవచేయడాన్ని మించిన గుర్తింపు ఉండదని గ్రహించండి :ప్రత్తిపాటి
- 15 ఏళ్లు అధికారంలో ఉంటే అందరికీ న్యాయం జరుగుతుంది : ప్రత్తిపాటి
- సొంత కార్యకర్తల్ని కారుతో తొక్కించినవారు జనానికి మేలుచేస్తారంటే నమ్ముతారా : ప్రత్తిపాటి.
- చంద్రబాబు పనితీరు..పథకాల జోరు జీర్ణించుకోలేకనే దుష్ప్రచారం చేస్తున్నారు : ప్రత్తిపాటి
- దోచుకోవడం తప్ప గతపాలకులు రాష్ట్రానికి, నియోజకవర్గానికి చేసిందేమీ లేదు : ప్రత్తిపాటి

అక్షర విజేత చిలకలూరిపేట నియోజకవర్గంలోని వాగుల్ని ఆధునికీకరించి, వ్యవసాయానికి కీలకమైన లిఫ్ట్ ఇరిగేషన్ వ్యవస్థల్ని బాగుచేయాలని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రికి విన్నవించానని, ప్రభుత్వం సకాలంలో స్పందించి వాగుల్లోని కంపచెట్లు, పూడికతీతకు రూ.2.50కోట్లు కేటాయించిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.

సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా ప్రత్తిపాటి గురువారం చిలకలూరిపేట మండలం పసుమర్రులో పర్యటించారు. స్థానిక పశువైద్యశాలలో నట్టల నివారణ మందు.. పశుగ్రాస విత్తనాల పంపిణీ ప్రారంభించిన అనంతరం, స్వయంగా ఎక్సకవేటర్ నడిపి ఓగేరు వాగు ఆధునికీకరణ పనుల్ని ప్రత్తిపాటి ప్రారంభించారు. అనంతరం గ్రామస్తుల్ని ఉద్దేశించి మాట్లాడారు. గత ప్రభుత్వంలో జరిగిన నష్టాన్ని.. గత పాలకులుచేసిన విధ్వంసాన్ని మర్చిపోతే ఎలాగన్న ప్రత్తిపాటి... ప్రజలు నేడు ప్రశాంతంగా తమ పనితాము చేసుకుంటూ కుటుంబాలతో సంతోషంగా జీవిస్తూ, హాయిగా ఉండటానికి కారణం కూటమిప్రభుత్వం చంద్రబాబు నాయకత్వమేనన్నారు.

**ఆగస్ట్ 15 తర్వాత సంక్షేమం అమల్లో ఏపీనే టాప్..**

చెప్పిందిచెప్పినట్టుగా తల్లికి వందనం అమలుచేసిన ఘనత కూటమిప్రభుత్వానిదేనని, గతపాలకుల్లా తల్లుల్ని, విద్యార్థుల్ని, ముఖ్యంగా ప్రజల్ని మోసగించలేదని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. సూపర్-6 హామీల అమల్లో ముఖ్యమైన తల్లికి వందనం అమలైందని, ఈ నెలలోనే అన్నదాతా సుఖీభవ.. వచ్చేనెలలో ఉచిత బస్సుప్రయాణం అమలు కానున్నాయన్నారు. నిరుద్యోగ భృతికూడా త్వరలోనే అమలుచేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. అన్నాక్యాంటీన్లు.. రోడ్లు.. డ్రైనేజ్ లు... సామాజిక భవనాలు.. ఇళ్ల నిర్మాణం వంటి ఎన్నో అభివృద్ధిపనులు కూటమిప్రభుత్వం చేసిందన్నారు. ఆగస్ట్ 15 తర్వాత సంక్షేమం అమల్లో ఆంధ్రప్రదేశ్ టాప్ లో ఉంటుందని, దరిదాపుల్లో మరే రాష్ట్రం ఉండదని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. మూడుపార్టీలు కలిసుండబట్టే రాష్ట్రానికి, తమకు మేలు జరుగుతుందని ప్రజలు గ్రహించాలన్నారు. 15 ఏళ్లుకూటమిప్రభుత్వం అధికారంలో ఉంటే, చివరన ఉన్నవారికి కూడా కచ్చితంగా న్యాయం జరుగుతుందని, పార్టీ అధికారంలో ఉండటం..ప్రజలకు సేవచేయడమే గొప్పబలమనే నిజాన్ని ప్రతి ఒక్కరూ అంగీకరించాలని ప్రత్తిపాటి సూచించారు.



**రాష్ట్రానికి.. ప్రజలకు మంచి జరగాలంటే చంద్రబాబు నాయకత్వమే ఉండాలి**

చంద్రబాబు నాయకత్వంలో జరిగే అభివృద్ధిని చూసి తట్టుకోలేకనే వైసీపీ దుష్ప్రచారంచే స్తోందన్న ప్రత్తిపాటి, సొంత కార్యకకర్తను కారుకింద తొక్కించినవారు ప్రజలకు మేలుచేస్తారా అని ప్రశ్నించారు. రాష్ట్రానికి ప్రజలకు మంచి జరగాలంటే చంద్రబాబు నాయకత్వమే ఉండాలని, ఆయన లేకుంటే మరలా నిద్రలేని రాత్రుళ్లు గడపాల్సి వస్తుందనే ప్రత్తిపాటి స్పష్టంచేశారు. జగన్ మరోసారి గెలిచి ఉంటే ప్రజల ఆస్తులు..భూములు అన్నీ స్వాహా అయ్యేవని, చంద్రబాబు ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దుచేయబట్టే మీ భూములు మీరుసాగుచేసుకుంటున్నారని ప్రత్తిపాటి చెప్పారు. గతంలో అవినీతి మంత్రి గణపవరం, మానుకొండవారిపాలెం, పసుమర్రు గ్రామాల్ని మున్సిపాలిటీలో విలీనంచేసి, అభివృద్ధి లేకుండా చేసిందన్నారు. పసుమర్రు గురించి తెలియని వారికి, గ్రామస్తుల జీవనవిధానం తెలియని వారికి గతంలో ఓట్లు వేయబట్టే నియోజకవర్గప్రజలు నష్టపోయారని ప్రత్తిపాటి తెలిపారు. మిర్చి, బర్లీ పొగాకు కొనుగోళ్లు సహా, నియోజకవర్గంలోని పలు సమస్యలపై అసెంబ్లీలో ముందు మాట్లాడింది తానేనన్న ప్రత్తిపాటి, పలు గ్రామాల సమస్యల్ని పరిష్కరించడానికి తనవంతు కృషిచేస్తున్నానని స్పష్టంచేశారు.

**గ్రామస్తులు ఐక్యంగా లేకపోతే...వారితో పాటు గ్రామమూ నష్టపోతుంది...**

1999-2004 మద్య పసుమర్రు రైతాంగం కోసం రూ.10కోట్లతో లిఫ్ట్ ఏర్పాటుచేయడం జరిగిందని, ఆనాడు పెట్టిన ఖర్చు.. ఇప్పుడు రూ.100కోట్లకు సమామని ప్రత్తిపాటి చెప్పారు. గ్రామానికి మేలుచేయడానికి ఎంతోకష్టపడి లిఫ్ట్ ఏర్పాటుచేస్తే, దాన్ని దుర్వినియోగం చేయడం బాధకలిగించిందన్నారు. గ్రామస్తులు ఐక్యంగా లేకపోతే ... గ్రామంతో పాటు వారూ బాగుపడరనే వాస్తవాన్ని ఇప్పటికైనా అందరూ గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రభుత్వం.. పార్టీ తమకు ఏమీ చేయడంలేదని అనుకోవడం సరైనపద్ధతి కాదన్న ప్రత్తిపాటి... ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా, ధైర్యంగా బతికేలా వారిపనులు వారుచేసుకునేలా చేయడాన్ని మించిన సాయం ఉండదనే వాస్తవాన్ని గ్రహించాలన్నారు. గతంలో ఐదేళ్లు టీడీపీ అధికారంలో లేకపోతే ఎంత నష్టం జరిగిందో, అందరం ఎన్ని ఇబ్బందులు పడ్డామో ఇప్పటికైనా గ్రహించకపోతే ఎలాగని ప్రత్తిపాటి ప్రశ్నించారు. చంద్రబాబు అధికారంలో ఉండబట్టే..మీరు, నేను అందరం ప్రశాంతంగా ఉన్నామని, అర్హతకలిగిన ప్రతి మహిళకు తల్లికి వందనం.. ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ అమలయ్యాయన్నారు. గత పాలకులు పసుమర్రును దోచేసినంతగా నియోజకవర్గంలో మరే గ్రామాన్ని దోచుకోలేదని ప్రత్తిపాటి స్పష్టంచేశారు.. దోచుకోవడం తప్ప.. మరేమీ తెలియని వారిని గెలిపించారని, అటువంటి తప్పులకు చోటులేకుండా అందరం ఏకతాటిపై నిలిచి రాష్ట్రప్రగతిలో భాగస్వాములవుదామని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి సమన్వయ కర్త నెల్లూరి సదాశివరావు, అబ్బర్వార్ ఉష రాణి, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, గంగా శ్రీను, గ్రామ నాయకులు జాలాది సుబ్బారావు, గ్రామ ప్రెసిడెంట్ కోడెల శ్రీను, సుదర్శన్, కిషోర్, షేక్ జానీ, చైతన్య, చౌదరి, రాయుడు, రఫీ, మస్తాన్ వలి, నాగుర్, మహమ్మద్ రఫీ గ్రామ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మాధవ్ ఆధ్వర్యంలో ఏపీలో బిజెపికి ఉజ్వల భవిష్యత్తు



అక్షర విజేత విశాఖ బ్యూరో:: భారతీయ జనతా పార్టీ ఏపీ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన పివిఎన్ మాధవ్ సారధ్యంలో ఏపీలో పార్టీకి ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని ఆ పార్టీ బీసీ నేత, వికసిత్ భారత్ జిల్లా కో కన్వీనర్ మూల వెంకటరావు అన్నారు, అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టి తొలిసారి విశాఖ వచ్చిన మాధవ్ కు మూల వెంకటరావు సహా బీజేపీ నాయకులు కార్యకర్తలు విశాఖ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు, విమానాశ్రయం నుండి నగరంలోని పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి మాధవ్ కు అభినందనలు తెలియజేశారు,ఈ సందర్భంగా మూల వెంకటరావు మీడియాతో మాట్లాడుతూ తండ్రి స్వర్గీయ పీవీ చలపతిరావు ఏపీలో భారతీయ జనతా పార్టీకి పట్టుకొమ్మగా నిలిచారని, ఆయన అడుగుజాడల్లోనే నడుస్తున్న మాధవ్ రాష్ట్ర పార్టీ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టడం ఆనందదాయకమన్నారు,ఉమ్మడి ఏపీ అధ్యక్షుడుగా పివి చలపతిరావు ఏపీలో బిజెపి బలపడడానికి బీజాలు వేయగా, ఇప్పుడు పివిఎన్ మాధవ్ పార్టీని ఉన్నత స్థానానికి చేరుస్తారని ఆశాభావం వెలిబుచ్చారు, రాజకీయాల్లో అడుగిడినప్పటి నుండి మాధవ్ బిజెపి కోసమే పని చేశారని అలాంటి వ్యక్తులు నేటి రాజకీయాల్లో అరుదుగా ఉంటారని అన్నారు,నిజాయితీగా పార్టీకి అంకితమై పనిచేస్తున్న పివిఎన్ మాధవ్ రాష్ట్ర పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టడం బిజెపి శ్రేణులకు శుభ సూచకమని పేర్కొన్నారు,ప్రధాని నరేంద్ర మోడీ ఆకాంక్షలను ప్రజల్లోకి తీసుకెళ్లి బిజెపిని పరిపుష్టం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు, సుదీర్ఘకాలం బిజెపి కోసమే పని చేసిన మాధవ్ కు కిందిస్థాయి కార్యకర్తలు నాయకులతో మంచి పరిచయాలు ఉన్నాయని అందరినీ ఓ అన్నలా ఓ తండ్రిలా ఆదరించి ఏకతాటిపై నడిపించి బిజెపిని రాష్ట్రంలో అధికారంలోకి తీసుకు వస్తారని మూల వెంకటరావు ఆశాభావం వ్యక్తం చేశారు.

# పోరాట యోధుల్లో మహా అగ్నికణం అల్లూరి....

## -భీమవరంలో అల్లూరి సీతారామరాజు జయంతో త్సవాలు ప్రారంభం....

అక్షరవిజేత,భీమవరం :

అల్లూరి తన జీవితాంతం పోరాటంలోనే ఉన్నారని, చిన్న వయసులోనే బ్రిటీష్ వారిని గడగడలాడించి న యోధుడు అని అల్లూరి సీతారామరాజు యువజన సంఘాల జిల్లా సమాఖ్య అధ్యక్షుడు కంతేటి వెంకటరాజు అన్నారు. భీమవరం క్విట్ ఇండియా స్థూపం వద్ద బుధవారం శ్రీవిజ్ఞానవేదిక, అల్లూరి సీతారామరాజు యువజన సంఘాల జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతోత్సవాలను ప్రారంభించారు. వెంకటరాజు మాట్లాడుతూ అల్లూరిని స్మరించుకోవడం ఎంతో గర్వకారణమన్నారు. బిజెపి నాయకులు అల్లూరి సాయి దుర్గరాజు, అరసవల్లి సుబ్రమణ్యం, వసుధ పౌండేషన్ జిల్లా కన్వీనర్ ఇందుకూరి ప్రసాద రాజు, పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా సభ్యులు సీతారామరాజు, సూర్యనారాయణ, శ్రీఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా ఎ అనురాధ మాట్లాడుతూ తెలుగుజాతి, భారతదేశానికి గొప్ప స్ఫూర్తి ప్రదాత అల్లూరి సీతారామరాజు అని, ప్రతి మనిషి గుండెల్లో అల్లూరి చిరకాలం ఉంటారన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ స్వతంత్రం కోసం ప్రాణాల్ని పణంగా పెట్టిన ఎంతో మంది త్యాగధనులు, పోరాట యోధుల్లో అల్లూరి ఒక మహా అగ్నికణమన్నారు. 4వ తేదీన అల్లూరి సీతారామరాజు జయంతోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహం వద్ద నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో భట్టిప్రోలు శ్రీనివాసరావు, ఎస్ కే చాన్ భాషా, సర్ సివి రామన్ స్కూల్, శ్రీఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు





# ఒక మెకానిక్ ఒక ఇంజనీర్‌తో సమానం....

## -ఎంతో ఆలోచన శక్తి ఉన్న వ్యక్తులు మెకానికలే ..

## మెకానిక్స్ డేలో ఎమ్మెల్యే అంజిబాబు....

అక్షరవిజేత,భీమవరం :



ఒక మెకానిక్ ఒక ఇంజనీర్ తో సమానమని, ఎంతో ఆలోచన శక్తి ఉన్న వ్యక్తులు మెకానికలేనని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు (అంజిబాబ) అన్నారు. గురువారం భీమవరం కిషోర్ థియేటర్ వద్ద ది భీమవరం మోటార్ సైకిల్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మెకానిక్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ఎంతో ఆలోచనలతో సరికొత్త ప్రయోగాలు చేసే వాళ్ళే మెకానిక్స్ లని, అటువంటి వారు ఇప్పుడు ఎన్నో సమ స్యలను ఎదుర్కుంటున్నారని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, తెల్ల రేషన్ కార్డు కలిగిన వారందరికీ ఇళ్ల స్థలాలు అందించాడని కృషి చేస్తామని అన్నారు. కాలానికి అనుగుణంగా ఐక్యమత్యంతో నడుచుకోవాలన్నారు. 1885లో జర్మనీకి చెందిన గాట్లిబ్ డైమ్లర్ అనే వ్యక్తి ఇంటర్నల్ కంబషన్ ఇంజన్‌తో నడిచే మోటార్ సైకిల్‌ని రూపొందించారని అన్నారు. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ జిల్లా ఇన్ ఛార్జ్ అధికారిణి డా అకన లక్ష్మి మాట్లాడుతూ 18 ఏళ్ల లోపు వయసు కలవారిని పనిలో పెట్టుకుంటే బాలకార్మిక చట్టం కింద నేరమని, మీరంతా ఐక్యంగా ఉండాలని, మెకానిక్స్ ఎన్నో సంక్షేమ పథకాలను అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకో వచ్చునని అన్నారు. అనంత రం అసోసియేషన్ సభ్యులు వారికి వినతిపత్రాన్ని అందిం చారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు బందెల హనుమంత్, కార్య దర్శి ముమ్మన విజయ్ కుమార్,కోశాధికారి బురిడి సత్య వర ప్రసాద్ కార్యవర్గ సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నిరూపయోగంగా ఉన్న పాఠశాల భవనం.

## -ఉపాధ్యాయులు ఎవరో తెలిదన్న గ్రామస్తులు.

## -స్కూల్ లో జరగని తరగతులు.

అక్షర విజేత,అల్లూరి జిల్లా,కొయ్యూరు:

అల్లూరి సీతారామరాజు జిల్లా, కొయ్యూరు మండలం, బూదరాళ్ల పంచాయతీ పరిధిలోని గోధుమలంక యు.పి. స్కూల్ దుస్థితిపై గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పాఠశాల భవనం శిథిలావస్థలో ఉండటంతో పాటు,పాఠశాల ప్రారంభమైనప్పటికీ తరగతులు ఇంకా మొదలుకాలేదని,ఉపాధ్యాయుల వివరాలు కూడా గ్రామస్తులకు తెలియని దుస్థితి నెలకొని ఉందని స్థానికుడు టి. బుజ్జిబాబు తెలియజేశారు.ఈ సమస్యపై గ్రామస్తులు అనేకసార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ,ఎటువంటి స్పందన లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గోధుమలంక యు. పి. స్కూల్ భవనం దీర్ఘకాలంగా నిర్వహణ లేకపోవడంతో శిథిలమైన స్థితిలో ఉందని,గోడలు,పైకప్పురేకులు, తలుపులు మరియు కిటికీలు దెబ్బతిని,విద్యార్థులకు సురక్షితమైన వాతావరణం లేకుండా పోయిందని,విద్యా సంవత్సరం ఆరంభమైనప్పటికీ పాఠశాలలో ఇంకా తరగతులు నిర్వహించబడలేదని, దీనివల్ల విద్యార్థులు విద్యావకాశాలను కోల్పోతున్నారని,గ్రామస్తులకు పాఠశాలలో బోధన బాధ్యతలు నిర్వహించే ఉపాధ్యాయుల గురించి ఎటువంటి సమాచారం అందలేదని,ఈ అస్పష్టత విద్యార్థుల తల్లిదండ్రులలో ఆందోళన కలిగిస్తోంద టి.బుజ్జిబాబు అన్నారు, గ్రామస్తులు ఈ సమస్యలపై పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ, సంబంధిత అధికారుల నుండి ఎటువంటి చర్యలు తీసుకోబడలేదని ఆరోపణలు ఉన్నాయి. కూటమి నాయకులు,అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని, మా పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.



# భీమవరంలో పవన్ ట్రైలర్ విడుదల....

## -పట్టణ మెగా ఫ్యాన్స్ ఆధ్వర్యంలో సందడి చేసిన అభిమానులు....

అక్షరవిజేత,భీమవరం :

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం ట్రైలర్ ను గురువారం భీమవరం విజయలక్ష్మి, ఏవిజి స్క్రీన్స్ లో విడుదల చేశారు. పట్టణ మెగా ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ట్రైలర్ విడుదల కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి బాణాసంచా కాల్పులను కాల్చారు. చిరం జీవి యువత రాష్ట్ర ఉపాధ్య క్షులు ఉండపల్లి రమేష్ నాయుడు మాట్లాడుతూ ఈనెల 24వ తేదీన పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం విడుదల అవుతుందని, గొప్ప విజయం సాదిస్తుందని అన్నారు. హిస్టారికల్ చిత్రమని కుటుంబ సమేతంగా చూడతగ్గ చిత్రమని అన్నారు. మెగా ఫ్యాన్స్ పట్టణ అధ్యక్షులు చల్లా రాము మాట్లాడుతూ అభిమానుల ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం హరిహర వీరమల్లు అని, ఈనెల 24న ఈ చిత్రం విడుదల అవుతుందని, ట్రైలర్ ఎంతో బాగుందని అన్నారు. కార్యక్రమంలో అభిమానులు యాస అనిల్, కె వరం, కొప్పినిడి బాబీ, వలవల ఫణి, కొప్పర్తి కోటి, గొర్ల గోపి, యడ్లపల్లి రాంబాబు, వడ్డీ మహేష్, తోట శేషు, మిరి యాల హరి, యాతం స్వామి తదితరులు పాల్గొన్నారు.



# కుమ్మరి లోవ,చేపూరు గ్రామాలకు చెందిన 472 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ దివ్య..





అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని మండలం గత ప్రభుత్వ హయాంలో పోలవరం నిర్వాసితుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు అయింది.మీ ఇంటికి మీ దివ్య కార్యక్రమంలో కుమ్మరిలోవ,చేపూరు నిర్వాసితుల గోడు విన్న యనమల దివ్య ప్రజాదరణతో ఎమ్మెల్యే గా గెలుపొంది ఒక్కొక్క సమస్యను గట్టెక్కిస్తున్నారు.సుదీర్ఘకాలంగా నలుగుతూ వచ్చిన పోలవరం నిర్వాసితుల పునవావాస ప్యాకేజ్ పైలు దుమ్ము దులిపిన ఎమ్మెల్యే నిర్వాసితుల సమస్య పరిష్కరించాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళారు.సరైన సమయంలో నిర్వాసితులకు యనమల దివ్య న్యాయం చేసారు.పోలవరం కాల్వ వల్ల ఇళ్ళు కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయం చూపించారు.
ఒక్కొక్కరికి 5 సెంట్లు చొప్పున నివాస స్థలాలను ఎమ్మెల్యే మంజూరు చేయించారు.అన్నిఅధికార లాంఛనాలు పూర్తి కావడంతో ఇవాళ పట్టాల పంపిణీ ప్రక్రియను తహాశీల్దార్ ప్రసాదరావు పూర్తి చేసారు.అతిథి ఫంక్షన్ హాలు లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే యనమల దివ్య ముఖ్య అతిధిగా విచ్చేయగా అతిధులుగా మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్, సీనియర్ నేత యనమల రాజేష్ హాజరైయ్యారు.కుమ్మరిలోవ,చేపూరు గ్రామాలకు చెందిన 472మందికి పట్టాలు అందజేసిన ఎమ్మెల్యే యనమల మీ అందరి సంక్షేమమే తన లక్ష్యమని సమస్య ఏదైనా సాద్యాసాధ్యాలు పరిశీలించిన పరిష్కరిస్తామన్నారు .ఈకార్యక్రమంలో సీనియర్ నేతలు చింతంనీడి అబ్బాయి సుర్ల లోవరాజు మోతుకూరి వెంకటేష్,పరవాడ తాతబాబు,జక్కాన రాము నాయుడు,పోతల రాంబాబు,గేదెల కృష్ణమూర్తి, రెడ్డి అప్పారావు,జక్కాన గంగరాజు,జి.హేమంత్ సింగంపల్ల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ వీరుల ఘట్టాలు చరి త్రలో నిలిచిపోతాయి

## .. పలు వురు వక్తలు...

అక్షరవిజేత,భీమవరం :
సహస గాధలను భావితరాలకు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అల్లూరి జయంతోత్సవాలను మూడు రోజులపాటు నిర్వహించడం గొప్ప విశేషమని పలువురు వక్తలు అన్నారు. విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు జయంతోత్సవాల్లో భాగంగా శ్రీవిజ్ఞానవేదిక, అల్లూరి సీతారామరాజు యువజన సంఘం సమాఖ్య ఆధ్వర్యంలో పట్టణంలో అల్లూరి విద్యాభ్యాసం చేసిన లూథరన్ హైస్కూల్, ఎస్ సిహెచ్ బిఆర్ఎం హైస్కూల్, కొవ్వాడ జెడ్పీ హైస్కూల్లో ర్యాలీ, ప్రతిజ్ఞ, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఆయా పాఠశాలల హెచ్ఎంలు మహారాజ్, పాతబళ్ల రంగవల్లి, బి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ అల్లూరి బాల్యం విద్య అనేక ప్రాంతాల్లో గడిచిందని, ఆయా పాఠశాలలో అల్లూరి స్మృతులతో జయంతోత్సవాలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. సమాఖ్య జిల్లా అధ్యక్షులు కంతేటి వెంకటరాజు, చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ భీమవరంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహాన్ని నిర్మించడంతో భీమవరం చరిత్రలో తలమానికంగా నిలుస్తుందని అన్నారు. విప్లవ వీరులు అతి తక్కువ కాలంలో మృతి చెందడం దురదృష్టకరమని, వారి చరిత్ర మాత్రం చిరస్మరణీయంగా నిలుస్తున్నాయన్నారు. అనంతరం విద్యార్థులకు అల్లూరి ఆశయాలు నెరవేరుద్దాం .. అనే అంశంపై పోటీలను నిర్వహించారు. గెలుపొందిన వారికి 4న జరిగే ముగింపు వేడుకల్లో బహుమతులు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కూనపరాజు రామకృష్ణంరాజు, అల్లూరి సాయి




దుర్గారాజు, కొండయ్య, ఎం సామ్యూల్ రాజు, సిహెచ్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ తలుపులమ్మ అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ దివ్య...





అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని మండలం కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి లోవశ్రీ తలుపులమ్మ అమ్మవారిని ప్రభుత్వ విఫ్ తుని ఎమ్మెల్యే యనమల దివ్య దర్శించుకున్నారు.అమ్మ వారి ఆషాఢమాసోత్సవాలు సందర్బంగా ఇవాళ యనమల దివ్య లోవ దేవస్థానాన్ని సందర్శించారు.ఆలయ ఈవో పెన్మత్స విశ్వనాథ రాజు పర్యవేక్షణలో దేవస్థానం అర్చకులు ఎమ్మెల్యే యనమల దివ్య పూర్ణకుంభ స్వాగతం పలికారు.రాజగోపురం నుంచి మంగళ వాయిద్యాల నడుమ అమ్మవారి సన్నిధికి చేరుకున్న యనమల దివ్య పండితుల మంత్రోచ్చారణల నడుమ శ్రీ తలుపులమ్మ అమ్మవారికి విశేష పూజలు గావించారు.అనంతర ఆషాఢమాసోత్సవాలను పురష్కరించుకుని ఎమ్మెల్యే యనమల దివ్య అమ్మవారికి సారె,చీర సమర్పించారు.అనంతరం ఆలయ పరిసరాలను పరిశీలించిన ఆమె ఈవో విశ్వనాథ రాజు ప్రణాళికా యుతంగాజరుగుతున్న ఆలయ అభివృద్ధికి పనులపై సంతృప్తి వ్యక్తం చేసారు.ఈకార్యక్రమంలోసీనియర్ నేతలు యనమల రాజేష్, సుర్ల లోవరాజు చింతంనీడి అబ్బాయి మోతుకూరి వెంకటేష్,కుసుమంచి శోభారాణి,తమరాన వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# వారం రోజులుగా పంచాయతీ నీరు బంద్ స్పందించని పంచాయతీ అధికారులు

## -తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామస్తులు

అక్షర విజేత మంత్రాలయం
మంత్రాలయం మండల పరిధిలోని రుచుమర్రి గ్రామంలో గత వారం రోజులుగా పంచాయతీ నీరు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంచాయతీ నీరు రాకపోవడంతో గ్రామంలో ఫిల్టర్ నీరు తాగడానికి కూడా కూడా ఇబ్బందిగా ఉందని గ్రామస్తులు వాపోయారు. ఈ విషయమై గత మూడు రోజుల క్రితం రచ్చుమర్రి గ్రామ జనసేన నాయకులు ఏసేపు పంచాయితీ కార్యదర్శి కు ఫోన్లో నీటి విషయం ఇబ్బందిపై తెలుపగా అందించలేదని తెలుసు తెలిసింది. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు రుచుమర్రి గ్రామంలో పంచాయతీ నీటి సరఫరా చేయాలని కోరుతున్నారు. గ్రామంలో పంచాయతీ నీరుసరఫరా చేస్తున్న బోర్లను వ్యవసాయ పంటలకు వాడుకుంటున్నారని గ్రామస్తులు తెలిపారు.



# కారు టైర్ పేలడంతో ఒకరు మృతి

## ఘోర రోడ్డు ప్రమాదం ఇద్దరికి తీవ్ర గాయాలు, ఒకరు మృతి



అక్షర విజేత రావులపాలెం
అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం మండలం ఈతకోట వద్ద జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి AP37CW%1946 నంబర్ గల కారు టైర్ పేలడంతో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని ఎదురుగా వస్తున్న %ూా39ూా%6369 కారును ఢీకొట్టిందిఈ ప్రమాదంలో బొండాల వెంకట గుప్తా అనే వ్యక్తి మృతి ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారుప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# గ్రామాల్లో సుపరిపాలనకు తొలి అడుగు.



అక్షర విజేత మాడుగుల
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక రూపొందించిన. సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని రెండొ రోజు గురువారం మండలంలో పలు గ్రామాల్లో టీడీపీ శ్రేణులు నిర్వహించారు. ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి. ఆదేశాలు మేరకు.మాడుగుల లొ మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు ఆధ్వర్యంలో జరిగింది. అలాగే మండలం లొ పొంగలిపాక గ్రామంలో టీడీపీ మండల కార్యదర్శి ఉండూరు దేముడు. ఆధ్వర్యంలో జరిగింది. అలాగే. ఎం కోడూరు గ్రామంలో టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షులు పోతిన అర్జునరావు ఆధ్వర్యంలో. టీడీపీ సీనియర్ నాయకులు అప్పాన వెంకట రమణ. అప్పాన భాస్కరరావు. మింది వరాహ మూర్తి. మజ్జి విశ్వ నాదం. ల పర్యవేక్షణ లొ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే జంపెన గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఎన్నం శెట్టి కొండలరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఇచ్చిన హామీలను ప్రభుత్వం దశల వారీగా నెర వేరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు. జరిగిన ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ నాయిన సత్యనారాయణ. ఎస్సి సెల్ నాయకులు మరువాడ ఈశ్వరరావు. అప్పాన శ్రీనివాసరావు. కొల్లి సూరి బాబు. వానపల్లి పోతురాజు. తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో : శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని పాఠశాలలకు అందజేయబడ్డ నోటు పుస్తకాలను డి.సి.పల్లి ప్రాథమిక పాఠశాల,చుంచులూరు మరియు కదిరినాయుడు పల్లి ఉన్నత పాఠశాలల నందు జరిగిన కార్యక్రమాలలో ట్రస్ట్ వ్యవస్థాపకులు ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాల నిత్యాన్నదాత కంచి పరమేశ్వర రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాలలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా తమ ట్రస్టు ద్వారా విద్యా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామనీ,అందులో భాగంగా మండలంలోని అన్ని పాఠశాలలలోని ప్రాథమిక తరగతుల విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్నామనీ,విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి,విజయభాస్కర్,రవీంద్ర,ట్రస్టు సభ్యులు శేషారెడ్డి,గోవిందరెడ్డి,నరసింహారెడ్డి,వెంకటేశ్వర్లు,ఎస్.వీ రమణయ్య,రవీంద్ర కుమార్,యానాది రెడ్డి,ప్రసాద్ రెడ్డి,మహేష్ రెడ్డి,ఈశ్వర్ ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు,తల్లిదండ్రులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# అనకాపల్లి పట్టణంలో సుపరి పాలనకు తొలి అడుగు..



అక్షర విజేత అనకాపల్లి
ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా రూపందించిన సుపరిపాలన కు తొలి అడుగు కార్యక్రమాన్ని గురువారం అనకాపల్లి పట్టణం 81 వ డివిజన్ 210 బూత్ నెయ్యిలవీధి ప్రాంతం లో చురుగ్గా నిర్వహించారు. రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర. ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి. టీడీపీ ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ విచ్చేసారు. ఇంటింటికి తిరిగిన ఇరువురి నాయకులు ప్రభుత్వ పథకాలను వివరించి. ప్రజలను సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా పీలా గోవింద సత్యనారాయణ. మల్ల సురేంద్ర.లు మాట్లాడుతూ. రాష్టాభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్. ఎంతో కృషి చేస్తున్నారని. కొనియాడారు. ఈ కార్యక్రమంలో బోగలింగేశ్వర దేవస్థానం చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ.ఎండపల్లి శేఖర్.సాలపు నాయుడు.తిప్పన అప్పారావు.పొలిమేర ఆనంద్.అనకాపల్లి రాము.వేగి కృష్ణ.పొలమరశెట్టి చందు.అనకాపల్లి మోహన్.పెంటకోట శివరాం.శరగడం శాంతారాం.గౌరిపుట్టపు అప్పారావు.అనకాపల్లిశ్రీను.చందు. భీశెట్టి తిరుమల.కొణతాల బాల.కర్రి భానుచందర్. మహాలక్ష్మి నాయుడు,పెంటకోట వరప్రసాద్. తదితరులు పాల్గొన్నారు..

